మార్చి 1998 నుండి మే 2004 వరకు అటల్ బీహారీ వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో జీఎస్టీ ప్రతిపాదన తెచ్చారు. ఒకేదేశం - ఒకేపన్ను విధానాన్ని రూపొందించి బహు పన్నుల విధానాన్ని రద్దు చేయాలని సెలవిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఇప్పుడు తమ మందబలంతో బిల్లును ఆమోదింపజేసుకుని, జీఎస్టీ కౌన్సిలు ఏర్పాటుచేసి ముఖ్యమంత్రులను, రాష్ట్రాల ఆర్థిక మంత్రులను సభ్యులుగా చేశారు. 2015 నుండి జీఎస్టీని కౌన్సిల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. 3శాతం, 5శాతం, 8శాతం, 12శాతం, 28శాతంగా కేటగిరీలను నిర్ణయించారు. గతంలో వచ్చే ఆదాయం తగ్గినచో ఆ రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల వరకు పరిహారం చెల్లిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. కానీ ఆ హామీని అమలు జరపడానికి నిధుల కొరతను కారణంగా చూపుతున్నారు. ప్రతిపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాలకు నిధుల విడుదలలో జాప్యం చేయడంవల్ల ఆ రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలు ఆగిపోతున్నాయి. జీఎస్టీలో కేంద్రం పన్ను, రాష్ట్రాల పన్ను, సమగ్ర పన్నుల పేర్లతో వసూళ్ళు సాగిస్తున్నారు. కేంద్రంతో సమానంగా రాష్ట్రాల పన్నును వసూలు చేస్తున్నప్పటికీ కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆదాయం తగ్గింది.

ఆర్థిక కమిషన్లు

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక కమిషన్లు వేసి తమకు వచ్చే పన్నుల్లో కొంతభాగాన్ని రాష్ట్రాలకు గతంలో నుండి ఇస్తున్నది. ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ (2021-2026) అమలు జరుగుతున్నది. ఈ ఆర్థిక కమిషన్ ముందస్తుగానే రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ణయిస్తుంది. 13వ ఫైనాన్స్ కమిషన్‌లో (2010-15) రాష్ట్రాలకు 32శాతం వాటా ఉండగా, 14వ ఫైనాన్స్ కమిషన్‌లో (2016-2020) 42శాతంగా పెంచారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో తిరిగి తగ్గించి 41శాతంగా నిర్ణయించారు. ఉదాహరణకు 13వ ఫైనాన్స్ కమిషన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 7.37 శాతం వాటా ఉండగా, రాష్ట్రం విడిపోయిన తర్వాత 14వ ఫైనాన్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్‌కు 4.305 శాతం, తెలంగాణాకు 2.437 శాతానికి తగ్గించారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 4.047శాతం, తెలంగాణకు 2.102శాతానికి మళ్ళీ తగ్గించారు. ఈ విధంగా తగ్గింపులు చేయడంతో రాష్ట్రాల ఆదాయం భాగా తగ్గిపోయింది. రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు 15వ ఫైనాన్స్ కమిషన్ కాలానికి రూ.2,94,514 కోట్లు కేటాయించాలని కమిషన్ సూచించింది. అలాగే స్థానిక సంస్థలకు, ఆరోగ్యానికి, ప్రకృతి వైపరీత్యాలకు, పాఠశాల, ఉన్నత విద్యకు, వ్యవసాయ సంస్కరణలకు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కలిపి రెవెన్యూ లోటుతో సహా రూ.10,33,062 కోట్లు కేటాయించింది. అంటే ఏడాదికి రూ.2.60 లక్షల కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు. ప్రస్తుతం కేంద్రానికి ఏటా రూ.27,57,820 కోట్లు పన్నుల రూపంలో వస్తున్నది. ఇందులో 10శాతం కూడా రాష్ట్రాలకు కేటాయించ లేదు. ఈ విధంగా ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల కేటాయింపులను తగ్గిస్తూ రావడంతో స్థానిక సంస్థలకు (గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు) నిధుల కొరత ఏర్పడింది. దీనికితోడు



ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు కూడా తగ్గించింది.

ఉపాధి హామీ పథకాన్ని రూ.1,11,171 కోట్ల నుండి రూ.73 వేల కోట్లకు తగ్గించడం జరిగింది. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన సబ్సిడీలన్నిటికీ క్రమంగా కోత పెట్టడంతో బలహీనవర్గాల కొనుగోలు శక్తి తగ్గింది. నేటికీ 140 కోట్ల జనాభాలో 80కోట్ల మంది అర్ధాకలితో ఉన్నట్లు దారిద్ర్య నివేదికలు చెబుతున్నాయి. 37 కోట్ల మంది కటిక దారిద్ర్యంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం దారిద్ర్యం నిర్మూలనకు కృషి చేయకపోగా, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికే విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది.

> ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు.

అందులో భాగంగానే 27 బ్యాంకులను 12 బ్యాంకులుగా కుదించి నిధులను ఒకచోట పోగేసి, గతంలో అప్పులు తీసుకుని ఎగవేసిన వారికి తిరిగి రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకులను కేంద్రం పురమాయిస్తున్నది. బహిరంగంగా ఆర్థిక వేత్తలు నిరంతరం చర్చ జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రుణాలు ఎగవేసిన వారికే మద్దతు తెలుపుతున్నది. ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కూడా అమ్మివేసి ఉద్యోగులను తగ్గించడమో, జీతాలు తగ్గించడమో చేస్తున్నారు. కార్మికుల హక్కులను మొత్తంగాను కాజేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు. విద్యా, వైద్యానికి దూరం చేస్తున్నారు. రాష్ట్రాల యూనియన్‌గా ఉన్న దేశాన్ని కేంద్రం హస్తగతం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించాలి. ప్రజాస్వామ్య విధానాన్ని అమలు జరిపి ఫెడరల్ ప్రభుత్వంగా కొనసాగించడానికి ప్రజలందరూ సమాయత్తం కావాలి.

సెల్:949009866

వివరం	సంవత్సరం	కేటాయింపు	సంవత్సరం	కేటాయింపు
ఆహార సబ్సిడీ	2020-21	5,41,330	2022-23	2,06,831
ఎరువులు	2020-21	1,27,922	2022-23	1,05,222
పెట్రోల్ - గ్యాస్	2020-21	38,455	2022-23	5,813
ఇతరములు	2020-21	50,459	2022-23	37,773
	మొత్తం	7,58,165		3,55,639



అతడొక ప్రశ్నించే అక్షరం

"ప్రజలే నేను, ప్రజల వైపే నేను" అని ప్రకటించిన నిఖార్సైన ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్. "కలబడి నిలబడు... సంతకాలపై కాదు, సొంత కాళ్లపై" అంటూ యువతకు సందేశం ఇచ్చి "పాలరాతి బొమ్మయినా పార్లమెంట్ భవనమైనా వాడు చుడితేనే శ్రీకారం... వాడు కడితేనే ఆకారం" అంటూ శ్రమజీవి గొప్ప తనం చాటిన కవితా శిఖరం, అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్.

జగిత్యాలలో 1954 జనవరి 12న చిన్న రాజ్యం, లక్ష్మి దంపతులకు సాధారణ మధ్యతరగతి కుటుంబంలో అలిశెట్టి ప్రభాకర్ జన్మించాడు. చిన్నతనం నుండి తన చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేసాడు. తండ్రి ఉద్యోగ రీత్యా కరీంనగర్‌లో ఉండటం వల్ల పదవ తరగతి వరకు అక్కడే విద్యాభ్యాసం. తండ్రి మరణానంతరం తిరిగి కుటుంబం జగిత్యాల చేరుకుంది.

ప్రభాకర్ మొదట్లో పెన్సిల్‌తో బొమ్మలు వేసేవాడు. మిత్రుల సలహాతో కవితలకు ఇండియన్ ఇంక్‌తో బొమ్మలు వేయడం నేర్చాడు. కవితాతృష్ణ గల ప్రభాకర్ తెలుగు కవితా వినీలాకాశంలోకి రాకెట్ లా దూసుకొచ్చాడు. 1974లో ఆయన రాసిన "పరిష్కారం" అనే కవిత ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మొట్టమొదటిసారిగా అచ్చయింది. సామాజిక రుగ్మతల మీద తన అక్షర అస్త్రాలను సంధించటం మొదలుపెట్టాడు. కుటుంబ భారం తన మీద పడటంతో సిరిసిల్లలో ఫొటోగ్రఫీ నేర్చుకుని జగిత్యాలలో 1975లో పూర్ణిమ స్టూడియో ప్రారంభించాడు. 1976లో తన ఆదర్శాలకు అనుగుణంగా పేద బీడీ కార్మికురాలు అయిన భాగ్యంను వివాహం చేసుకున్నాడు. చిత్రకారుడిగా, ఫోటోగ్రాఫర్‌గా రాణిస్తూనే యువతను కేంద్రంగా చేసుకొని కష్టజీవి, మహిళ, ఆకలి, కవితలు రాశాడు. కాబట్టే సమాజం ప్రభాకర్‌ను ప్రజాకవిని చేసింది. అల్పాక్షరాల్లో అనంత అర్థాలు ఇచ్చే అద్భుత కవితలు ప్రభాకర్ ప్రత్యేకత. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన కవిత అస్త్రాలు సంధించటం భరించలేని ఒక వర్గం ఆయనపై కక్ష కట్టింది. దీంతో ఆయన1978లో కరీంనగర్‌కి మకాం మార్చి శిల్పి స్టూడియోను నెలకొల్పాడు. కరీంనగర్‌లోని సాహితీ అభిమానులందరికీ ఆ స్టూడియోనే కేంద్రంగా ఉండేది. 1978లో "ఎర్రపావురాలు" మొదటి కవితా సంకలనం తదుపరి "మంటల జెండాలు "అనే మరో కవితా సంకలనం ఆవిష్కరించాడు. 1981లో వ్యంగ్యం, సామాజిక స్పృహల కలబోతగా గల "చురకలు" అనే కవితా సంకలనం విడుదల చేశారు. అందులోనే "న్యాయాన్ని ఏ కీలుకాకీలు విరిచే వాడే వకీలు" అంటూ వ్యంగ్యంగా న్యాయవ్యవస్థను వేలెత్తి చూపాడు. తను శవమై... ఒకరికి వశమై... తనువు పుండై... ఒకరికి పండై... ఎప్పుడూ ఎడారై... ఎందరికో ఒయాసిసై... అంటూ కేవలం 12 పదాలతో వేశ్యల హృదయ విదారక జీవితాన్ని కళ్ళముందు ఆవిష్కరించాడు. 1983లో భార్య ఇద్దరు పిల్లలతో హైదరాబాదుకు మకాం మార్చాడు. విద్యానగర్‌లో చిత్రకళ స్టూడియో ఏర్పాటు చేసి హైదరాబాదులో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. కానీ నగర జీవితం ప్రభాకర్‌కి ఏమాత్రం సరిపడలేదు. బతకడం, జీవించడం వేరు వేరు అంటాడు ప్రభాకర్.

నగరాల్లో బ్రతుకుదెరువు కోసం వచ్చిన చితికిన బతుకులు చూసి భరించలేకపోయాడు. కష్టజీవి గురించి "కాచిగూడ నిన్ను కాచి వడ పోస్తే ఒక నీళ్ల టీ... నారాయణగూడ నీపై నడిచి వెళ్తే ఒక దాల్ రోటీ. పట్నంలో బ్రతక వచ్చిన కష్టజీవి ఇక్కడ నీకు నీవే పోటాపోటీ" అంటూ నగర జీవితాన్ని కళ్లకు కట్టినట్లు స్పష్టీకరించాడు... "నగరాల్లో అత్యధికంగా, అత్యద్భుతంగా అస్థిపంజరాన్ని చెక్కే ఉలి ఆకలి" అంటూ ఆకలికి సరికొత్త నిర్వచనం ఇచ్చాడు. రిక్షా కార్మికులని చూసి "ఒక ఎముక ఒక మాంసం ముద్దను లాగుతున్నట్లు ఉంది" అని ఒకే ఒక వాక్యంలో రిక్షాకార్మికుడి జీవితాన్ని ఆవిష్కరించాడు. నాటి యువతరం నాలుకల మీద ప్రభాకర్ కవితలు అలవోకగా కదలాడాయంటే ఆ కవితలు వారి హదయాలను ఎంతగా ప్రభావితం చేశాయో అర్థం చేసుకోవచ్చు. నిస్సత్తువగా ఉండే యువతరం అంటే ప్రభాకర్‌కు పరమ అసహ్యం. అందుకే "అలా సమాధుల్లా అంగుళం మేర కూడా కదలకుండా పడుకుంటే ఎలా... కొన్నాళ్ళు పోతే నీ మీద నానా గడ్డి మొలచి నీ ఉనికి నీకే తెలిసి చావదంటూ" యువతను హెచ్చరించారు. "ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంక ఎవరిని మోసం చేయనని... ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట తోటి జంతువులను సంహరించనని .ఈ కట్టు కథ విని గొర్రెలు ఇంకా పుర్రెలూపుతూనే ఉన్నాయి" అంటూ నేటి రాజకీయ నాయకుల తీరును ఏకిపారేసాడు. ఎంత పేదరికాన్ని అనుభవించినా ఏనాడూ ఎవరి సహాయం ఆశించలేదు. ఒకవేళ ఎవరైనా మిత్రుడు సహాయం చేస్తే సున్నితంగానే తిరస్కరించే వాడు. ఏనాడూ సంపద కోసం ఆరాట పడలేదు. ఆత్మాభిమానం గల నిబద్ధ కవి ప్రభాకర్. కాబట్టే "గుడిసెలే మేడలను కడతాయి... అయినా మేడలు గుడిసెలను కొడతాయి" అంటూ, ఎవరీ హై హిల్స్ బంజారా హిల్స్ అంటూ, ధనస్వామ్య వ్యవస్థను ప్రశ్నించాడు. కవిత్వం సామాజిక ప్రయోజనం కోసమే అని నమ్మిన ప్రభాకర్ అహర్నిశలు అందుకోసం శ్రమించాడు. ఒక పత్రికలో 'సిటీ లైఫ్' పేరుతో ఆరు సంవత్సరాలు మినీ కవితలు రాశాడు. కేవలం ఆ కవితల కోసమే కొందరు ఆ పత్రికను కొనుగోలు చేసేవారు అంటే అతిశయోక్తి కాదు. అనారోగ్యం బారిన పడిన ప్రభాకర్ క్షయకు సరైన చికిత్స తీసుకోక 1993 జనవరి 12న కన్నుమూశారు.

"మరణం నా చివరి చరణం కాదు... మౌనం నా చితాభస్మం కాదు... నిర్విరామంగా నిత్య నూతనంగా కాలం అంచున చిగురించే నెత్తుటి ఊహను నేను" అంటూ నింగికెగిసిన కవితా కెరటం ప్రభాకర్.

(జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి)

- ములక సురేష్, 9441327666



బడి గీతం

పాఠశాల పూలతోటలో పరిమళించే పువ్వులం
పల్లెబడిలో పరవశించే పసిడి మనసుల గువ్వలం

అందమైన పరిసరాలలో ఆకు పచ్చని మొక్కలం
చదువులనే ఆకాశమందున చక్కనైన చుక్కలం
పాలకడలికి తెల్లదనమును పంచి యిచ్చెడి నవ్వులం
ఆటపాటల అలసి మురిసే అలల తీరపు గవ్వలం

కల్లలెరుగని కపటమెరుగని ఎల్లలెరుగని పిల్లలం
భావి టభారత ప్రగతి బాటన పరుగులెత్తే బాలలం
చదువు సాగే దారి లోన చిన్ని వెలుగు దివ్వెలం
చదువులమ్మ పాదములకు చేర్చి కూర్చిన మువ్వలం

తల్లిదండ్రుల కలలనన్నీ తప్పకుండగ తీర్చెదం
తెలంగాణా రూపు రేఖల తళుకు బెళుకులు చేర్చెదం
తల్లి భారతి భాగ్య రేఖలు మల్లె మాలగ గూర్చెదం
అవనిలో మన దేశ కీర్తిని అద్భుతముగా నిలిపెదం

- వెన్నెల సత్యం
9440032210

జనాభా నియంత్రణ వివాదం - బీజేపీ రాజకీయం

గత డిసెంబరు పార్లమెంటు సమావేశాల్లో ఇద్దరు బీజేపీ ఎం.పి.లు - రవి కిషన్, నిశికాంత్ దూబే - లోక్‌సభలో జనాభా నియంత్రణపై ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. అధికార పార్టీకి చెందిన ఎంపీలు అయివుండి ప్రయివేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టడం, అందునా, అదేదో ఒక ప్రత్యేక ప్రాంతానికో, ప్రత్యేక పరిమిత తరగతికో చెందిన అంశం మీద కాకుండా యావత్ దేశానికీ సంబంధించిన విషయం మీద ప్రయివేటు మెంబర్ బిల్లు పెట్టడం అంటే దాని వెనుక దాగి ఉన్న బీజేపీ ఎజెండా ఏమిటో ఊహించుకోవచ్చు. వివాదా స్పద అంశం మీద ముందు వ్యక్తులుగా చిచ్చు రేపడం, ఆ తర్వాత దాని పర్యవసానాలు తమకు లాభదాయకంగా ఉంటాయన్నది ధృవపడితే అప్పుడు అధికారికంగా ఆ ఎజెండాను ముందుకు తేవడం బీజేపీకి పరిపాటి అయిపోయింది. ఒకవేళ వివాదం బెడిసికొడితే, మాకేమీ సంబంధం లేదు, అది ఆ సభ్యుడి వ్యక్తిగత అభిప్రాయం అని చెప్పి తప్పించుకోవడం కూడా బీజేపీ ఎత్తుగడలో భాగమే.

సదరు బిల్లులో తక్షణమే జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందంటూ ఆ ఇద్దరు ఎంపీలూ ప్రతిపాదించారు. ఈ బిల్లు లోక్‌సభలో పెట్టక ముందు ఇంకో ఆరు నెలల్లో యూపీ అసెంబ్లీకి ఎన్నికలు రాబోతున్నాయనగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం "ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు, 2021ని అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అందులో ఉన్న ప్రతిపాదనల్లో ఆచరణాత్మకమైనవి తక్కువగా, రాజకీయంగా వివాదాస్పదం అయ్యేవి ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాత జనాభా నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, యోగి ఆదిత్యనాథ్ వెలిబుచ్చిన అభిప్రాయాలు మరింత స్పష్టంగా హిందూత్వ ఎజెండా ఏమిటో సూచిస్తున్నాయి. "ఏదో ఒకానొక మతానికి చెందిన ప్రజల జనాభా తక్కిన తరగతుల ప్రజానీకం కన్నా ఎక్కువగా పెరిగిపోయి, ఇక్కడి మూలవాసుల (అంటే హిందువులు అని అనుకోవాలి) జనాభాను మాత్రమే స్థిరీకరించడం అనేది ఏ విధంగానూ అనుమతించబోము" అని ఆదిత్యనాథ్ ప్రకటించారు. ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.

ఇంతకూ జాతీయ సర్వే వెల్లడిస్తున్నది ఏమిటి?

1992-93 నాటికి ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటు (దీనినే ఫెర్టిలిటీ రేటు అంటారు)లో తేడా 1.1 ఉండేది. అంటే ఆనాటికి ముస్లిం జనాభా హిందువుల జనాభా కన్నా 1.1శాతం చొప్పున అధికంగా పెరుగుతూ ఉండేది. తాజాగా 2019-21లో చేసిన జాతీయ కుటుంబ సంక్షేమ సర్వే ప్రకారం ఈ తేడా 0.35కి తగ్గిపోయింది. అంటే గడిచిన ముప్పై సంవత్సరాల కాలంలో ముస్లింలలోనే జనాభా నియంత్రణ పథకాల ఫలితాలు ఎక్కువ ఫలితాలను ఇచ్చాయి.

ఉత్తరప్రదేశ్‌లో చూస్తే అక్కడ ముస్లిం జనాభా 20శాతం ఉంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1981 నాటికి 5.8శాతంగా ఉండేది కాస్తా 2011 నాటికి 2.7కి తగ్గిపోయింది. అదే అస్సాంలో ముస్లిం జనాభా 33శాతం. అక్కడ ఇప్పుడు సంతానోత్పత్తి రేటు 1.9శాతం ఉంది. జమ్ము-కాశ్మీర్‌లో ముస్లిం జనాభా చాలా ఎక్కువ. అక్కడ1981లో 4.5శాతంగా ఉండిన సంతానోత్పత్తి రేటు 2011 నాటికి 1.4శాతానికి పడిపోయింది. ఇది దేశం మొత్తం మీద సగటున ఉన్న సంతానోత్పత్తి రేటు 2శాతం కన్నా తక్కువగానే ఉంది. ఈ వివరాలను బట్టి హిందువులకన్నా ముస్లింలు కుటుంబ నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటిస్తున్నారు అని స్పష్టంగా చెప్పవచ్చు.

జాతీయ సర్వే ఫలితాలను చూస్తే జనాభా నియంత్రణ మనదేశంలో సరైన దిశలోనే కొనసాగుతోందని చెప్పవచ్చు. 1951 నాటికి 5.9శాతంగా ఉన్న సంతానోత్పత్తి రేటు ఇప్పుడు రెండు శాతానికి పరిమితం అవడం బట్టి ఈ విషయం బోధపడుతోంది. అటువంటప్పుడు ఇవే విధానాలను కొనసాగిస్తే సరిపోతుంది. కాని అదేదో తీవ్రమైన తక్షణ సమస్య అయినట్టు బీజేపీ చిత్రీకరించడం చూస్తే ఆ పార్టీ అసలు ఎజెండా జనాభా నియంత్రణ ఎంతమాత్రమూ కానేకాదని కనపడుతోంది. ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటులో తేడా తగ్గడం, ముస్లింలలో జనాభా నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటించడం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలలో సంతానోత్పత్తి పెరుగుదల రేటు తక్కిన రాష్ట్రాలకన్నా సాపేక్షంగా తక్కువగా ఉండడం



వాస్తవాలు అయినప్పుడు వాటన్నింటినీ కప్పిపుచ్చి హిందువుల జనాభా తగ్గిపోతోం దంటూ విద్వేషాలను రెచ్చగొట్టడం హిందూత్వ మతోన్మాద రాజకీయ ఎజెండాలో భాగమే.

నిజానికి జరగాల్సినది ఏమిటి?

ఐక్యరాజ్యసమితి గణాంకాలు చూస్తే చాలా దేశాల్లో వయో వృద్ధుల శాతం జనాభాలో పెరుగుతూ, యువత శాతం తగ్గుతూ ఉంది. ఈ ధోరణి రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగనుందని ఐరాస అంచనా. ఈ ధోరణి తొలుత జపాన్, స్కాండినేవియన్ దేశాలు, తదితర సంపన్న దేశాల్లో మొదలైంది. ఇప్పుడు అది అభివృద్ధి చెందుతున్న దక్షిణాసియా దేశాల్లో సైతం కనిపిస్తోంది. అందులో ఇండియా కూడా ఉంది. అటువంటప్పుడు బలవంతంగా జనాభా నియంత్రణ చర్యలు ప్రవేశపెట్టడం ప్రతికూల ఫలితాలనిస్తుంది. యూపీ ప్రభుత్వం ఇద్దరు కన్నా సంతానం ఎక్కువ ఉంటే ఆ దంపతులలో ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదని తన ప్రతిపాదిత చట్టంలో పేర్కొంది. ఇది బలవంతంగా జనాభా నియంత్రణ అమలు చేయడం కిందే వస్తుంది. ఇటువంటి అనాలోచిత చర్యలు ఎంతమాత్రమూ పనికిరావు.

> ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

ప్రపంచంలో అధికంగా ప్రసూతి మరణాలు, నవజాత శిశువుల మరణాలు సంభవిస్తున్న దేశాల్లో భారతదేశం కూడా ఒకటి. వివిధ రకాల అంగవైకల్యాలతో జన్మిస్తున్నవారి సంఖ్య అధికంగా ఉన్న దేశాలలో కూడా భారతదేశం ఉంది. ఇక ఆకలి సూచికలో కూడా మన దేశం స్థానం దిగజారుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్య, కుటుంబ సంక్షేమ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం తక్షణ ప్రాధాన్యతగా ఉండాలి. ఆ పని చేయడానికి ఈ బీజేపీ ప్రభుత్వం ముందుకు రాదు. పైగా వైద్యాన్ని మరింత ప్రయివేటుపరం చేస్తోంది. దాని ఫలితంగా పేద ప్రజానీకం సరైన వైద్యం పొందలేకపోతున్నారు. లేదా చేయించుకున్న వైద్యానికి ఫలితంగా అప్పులపాలవుతున్నారు. దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యల్లో గణనీయ భాగం వైద్యానికి చేసిన అప్పులను తీర్చలేకపోయినందు వలన జరిగినవే. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ, ప్రజల్లో రగిలే అసంతృప్తిని విద్వేష రాజకీయాల వైపు మళ్ళించడమే బీజేపీ వ్యూహం. ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

- ఎమ్వీయస్

కెరీర్‌లో ఎదగాలంటే..?



మంచి మార్కులు.. అదనంగా కొన్ని సాంకేతిక నైపుణ్యాలు ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా వీటిపై దృష్టిపెడుతుంటాం. అయితే సంస్థలకు అవే సరిపోవడం లేదు. ప్రవర్తనకీ ప్రాధాన్యమిస్తున్నారు. ఈ ఏడాది దృష్టిపెడుతున్న కొన్ని నైపుణ్యాలు ఇవి.. ఇంటర్వ్యూలోనూ వీటిని పరిశీలిస్తారు.

• కొత్తవాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సాధారణంగానే మన మహిళలకు ఎక్కువ. ఆలోచనా పరిధిని విస్తరించే ఈ నైపుణ్యం కోసం సంస్థలు చూస్తున్నాయట. అందుకోసమే.. ఇంటర్వ్యూ సమయంలో 'తరగతి గదిలో మీరడిగిన ఏ ప్రశ్న మీకు బాగా సాయపడింది, ప్రశంసలు కురిపించింది' వంటి ప్రశ్నలు అడుగుతున్నారట. దానికి ఉదాహరణతో మెప్పించగలిగితే ఉద్యోగం మీదే.

• చదువు.. అద్దైపోగానే ఉద్యోగం అన్న రోజులు కావివి. కాలంతో పరుగు తీయాలన్నా.. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నా నేర్చుకుంటూ ఉండటం తప్పనిసరి. కొత్తగా నేర్చుకుని.. వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించినవీ.. నేర్చుకుంటున్నవీ చెబితే సరిపోతుంది.

• కొత్తగా ఈత నేర్చుకుంటున్న వారికి ఒక్కసారే గోదారి ఈదమంటే కష్టమే. అలాగని చిన్న చిన్న లక్ష్యాలనూ ప్రయత్నించనంటే మాత్రం పొరపాటే. స్వల్ప స్థాయి లక్ష్యాలను పెట్టుకోండి. వాటిని సాధించడానికి ఎప్పుడూ ఎలా సిద్ధంగా ఉంటారో ఆలోచించుకోండి. అలాగే వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో కూడా చెప్పగలగాలి. ఇక్కడ మీ ఓపిక, పోటీతత్వం, అవకాశాలను అందిపుచ్చుకునే గుణాలను పరిశీలిస్తారు.

• ఏదైనా సమస్య వచ్చినప్పుడు మన కోణంలో చూడటం, దాని ప్రకారం నిర్ణయం తీసుకోవడం మామూలే. అవతలి వారి కోణం నుంచీ చూసేవారే నిజమైన నాయకులు. ఇలాంటివారికే సంస్థలూ ప్రాధాన్యమిస్తాయి. ఏదైనా తగాదా, గొడవ.. వచ్చినప్పుడు ఎదుటివారి కోణం నుంచీ చూసి మీరు వెనక్కితగ్గారా? విభేదాల సమయంలో అవతలి వ్యక్తిని నేరుగా కలిసి మాట్లాడారా? గుర్తు చేసుకోండి.

• జీవితంలో గెలవాలని ఎవరికుండదు? ఏదైనా తిరస్కరణ ఎదురైతే అవతలి వాళ్లపై కోపం తెచ్చుకోవడం సహజమే. మరి వాళ్లూ అలాగే ఆలోచిస్తారు కదా! లేదు.. కాదు అని చెప్పేప్పుడు మీరు మాత్రం కచ్చితంగా ఉండటం, ఎవరైనా చెప్పినప్పుడు కోపం ప్రదర్శించడం మంచి లక్షణం కాదు. ఇది బృందస్ఫూర్తికి విరుద్ధం కూడా. సౌమ్యంగా.. నొప్పించని సమాధానాలు.. అందరితోనూ కలుపుగోలు ధోరణి అవసరం. ఇవన్నీ ఉంటే... ఇంటర్వ్యూలో మెప్పించడమే కాదు.. కెరియర్‌లో ముందుకెళ్లడమూ ఖాయం.

ఇట్ల చేద్దాం



ఈ మధ్య డిష్‌వాషర్ల వాడకం పెరిగిపోయింది.. అయితే ఈ కొంతమంది కత్తుల్ని కూడా ఇందులోనే వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కత్తులు పదును కోల్పోవడంతో పాటు డ్యామేజ్ కూడా కావచ్చు. అందుకే వాటిని చేత్తోనే శుభ్రం చేయడం మంచిది.



సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లోనూ పిండి వంటల ఘుమఘుమలే ఉంటాయి. ఈ సమయంలోనే సిటీల్లో ఉండేవారంతా పట్నం బాట పడతారు. ఇళ్ళన్నీ కళకళలాడతాయి. దీంతో ప్రతీ ఒక్క ఇంట్లోనూ పిండివంటలు చేసుకుంటారు. ఇందులో ఎక్కువగా ఏమేం చేస్తారో ఇప్పుడు చూద్దాం.. సకినాలు, సక్కుబియ్యం చెక్కలు, నువ్వుల అరిసెలు, చంద్ర వంకలు.. ప్రాంతాలను బట్టి చాలా మంది ఇతర వంటలను కూడా చేస్తుంటారు. కానీ వీటినే ఎక్కువమంది చేసుకుంటారు. అయితే ఈ వంటల్లో ఒక్కో పిండి వంటకి ఒక్కో ప్రత్యేకత ఉంది. వాటిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

సంక్రాంతి సకినాలు



సకినాలు..

కావల్సిన పదార్థాలు: బియ్యం - కేజీ, నువ్వులు - వంద గ్రాములు, వాము - పది గ్రాములు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం: కొత్త బియ్యం లేదా పాత బియ్యాన్ని నీళ్ళల్లో ఒక రాత్రి మొత్తం నానబెట్టాలి లేదా కనీసం 5 గంటలైనా కచ్చితంగా నానబెట్టాలి. ఆ తర్వాత బియ్యం పట్టించాలి. పిండిని కాస్త తడి ఆరే వరకు ఎండబెట్టాలి. అందులో నువ్వులు, వాము, ఉప్పు వేసుకుని మొత్తం కలపాలి. ఇప్పుడు ఏదైనా కాటన్ గుడ్డలో దీనిని వేసుకుని దాని పైన ఈ పిండితో గుండ్రంగా చుట్టాలి. ఇలా సకినాల ఆకారం వచ్చే దాకా చుట్టాలి. ఇప్పుడు వీటిని మరిగించుకున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చే దాక ఫ్రై చేసుకోవాలి. అంతే ఎంతో సులువుగా వీటిని ఈ పండుగకి చేసేసుకోవచ్చు.

సగ్గుబియ్యం చెక్కలు



సంక్రాంతికి ప్రతి ఒక్కరి ఇంట్లో వండే పిండి వంటల్లో సాధారణంగా ఉండేవి చెక్కలు. వివిధ రకాల్లో వీటిని వండుతారు. ఇప్పుడు సగ్గుబియ్యం చెక్కల తయారీని చూద్దాం.

కావాల్సిన పదార్థాలు: బియ్యం - నాలుగు కప్పులు, పెసరపప్పు - రెండు కప్పులు, సగ్గుబియం - కప్పు, నువ్వులు - మూడు టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూను, వెన్న - ఒక స్పూను, కారం, ఉప్పు - రుచికి తగినంత, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ విధానం: బియ్యం, పెసరపప్పు, సగ్గుబియ్యాన్ని కలిపి మెత్తగా పిండి చేసుకోవాలి. అందులో నువ్వులు, జీలకర్ర, తగినంత ఉప్పు, కారం, వెన్న వేసుకుని బాగా కలుపుతు సరిపడా నీళ్ళు పోసుకుంటూ ముద్దలా చేసుకొవాలి. ఐదు నిమిషాల తర్వాత ఈ పిండిని చిన్న చిన్న చెక్కల్లా అద్దుకుని వేడినూనెలో బాగా వేగాక తీసేస్తే సరిపోతుంది.

నెలవంకలు



నెలవంకలు అనగానే అందరికి మూన్ బిస్కెట్స్ గుర్తొస్తాయి. కానీ ఇంట్లో వండే పిండి వంటల్లో కూడా ఈ వెరైటి ఉంటుందని తెలియదు కదూ. మరి అవి ఎలా చేస్తారో తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు: సెనగపప్పు - ఒక కప్పు, బియ్యప్పిండి - పావుకప్పు, పచ్చికొబ్బరి తురుము - పావుకప్పు, బెల్లం తురుము - ఒక కప్పు, యాలకుల పొడి - చెంచా, నూనె - వెయించడానికి సరిపడా.

తయారీ విధానం: సెనగపప్పు ఉడకబెట్టి ముద్దలుగా చేసుకోవాలి. అందులో బియ్యప్పిండీ, పచ్చికొబ్బరి తురుమూ కలుపుకోవాలి. దీన్ని కాస్త మందంగా చపాతీలా వత్తుకుని అర్ధచంద్రాకారంలో కట్ చేసుకోవాలి. ఇలా చేసుకున్న వాటన్నింటినీ వేడినూనెలో వేసుకుని బాగా వేగాక తీసుకోవాలి. ఇప్పుడు బెల్లం తురుమును మునిగేదాకా నీళ్ళు పోసుకుని తీగపాకం పట్టాలి. అందులో యాలకులపొడి వేసుకుని ముందుగా వేయించుకున్న నెలవంకల్ని అందులో వేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత బౌల్లోకి తీసుకుంటే సరిపోతుంది.

అరిసెలు



కావల్సిన పదార్థాలు: దొడ్డు బియ్యం - ఒకటిన్నర గ్లాసు, బెల్లం తురుము - ఒక గ్లాసు, నీళ్లు - పావు గ్లాసు, పంచదార - ఒక టీ స్పూను, నూనె - డీప్ ఫ్రైకు సరిపడా, నువ్వులు - నాలుగు టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం: ముందుగా బియ్యాన్ని రెండు నుండి మూడు సార్లు కడిగి తగినన్ని నీళ్ల పోసి రెండు రోజుల పాటు నానబెట్టుకోవాలి. ఈ బియ్యాన్ని మూడు పూటలా కడుగుతూ వేరే నీటిని పోస్తూ ఉండాలి. ఇలా నానబెట్టిన తర్వాత బియ్యాన్ని ఒక జల్లిగిన్నెలోకి తీసుకుని నీరంతా పోయేలా చేసుకోవాలి. తర్వాత ఈ బియ్యాన్ని జార్‌లోకి తీసుకుని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఈ పిండిని జల్లించి తడి ఆరిపోకుండా దానిపై మూత పెట్టుకోవాలి. ఎక్కువ మొత్తంలో తయారు చేసే వారు మర ఆడించిన పిండిని కూడా జల్లించుకోవాలి. ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నెలో బెల్లం తురుము, నీళ్లు, పంచదార వేసి వేడి చేయాలి. బెల్లం కరిగిన తర్వాత ఈ బెల్లం నీటిని వడకట్టి మరలా గిన్నెలోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బెల్లంలోని మలినాలు తొలగిపోతాయి. ఇప్పుడు ఈ బెల్లం నీటిని లేత తీగ పాకం వచ్చే వరకు ఉడికించాలి. బెల్లం మిశ్రమాన్ని నీటిలో వేసి చూస్తే మెత్తని ఉండలా అవ్వాలి. ఇలా పాకం రాగానే స్టవ్ ఆఫ్ చేసి ఇందులో రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి కలపాలి. తర్వాత వెంటనే ముందుగా తయారు చేసుకున్న బియ్యం పిండిని వేస్తూ కలుపుతూ ఉండాలి. పిండి మరీ గట్టిగా కాకుండా జారుడుగా ఉండేలా చూసుకోవాలి. పాకం ముదిరిన, పిండి గట్టిగా అయినా అరిసెలు గట్టిగా అవుతాయి. ఇలా తయారు చేసుకున్న పిండిని ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు కళాయిలో నూనె పోసి వేడి చేయాలి. నూనె బాగా వేడయ్యాక పాలిథిన్ కవర్‌కు నూనె రాసుకుంటూ ఒక్కో పిండి ఉండను తీసుకుని అరిసెల ఆకారంలో వత్తుకోవాలి. వీటిని నెమ్మదిగా సున్నితంగా మరీ పలుచగా కాకుండా వత్తుకోవాలి. తర్వాత ఈ అరిసెను నూనెలో వేసి మధ్యస్థ మంటపై రెండు వైపులా ఎర్రగా అయ్యే వరకు కాల్చుకోవాలి. తర్వాత అరిసె బయటకు తీసి నూనె పోయేలా అరిసెల గిద్దల్లో వేసి వత్తుకోవాలి. ఈ గిద్దెలు అందుబాటులో లేని వారు రెండు గంటెల మధ్య అరిసెను ఉంచి నూనె పోయేలా వత్తుకోని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇదే విధంగా మనం నువ్వుల అరిసెను కూడా చేసుకోవచ్చు. పిండి ఉండకు నువ్వులను అద్ది అరిసెలా వత్తుకుని కాల్చుకోవాలి. వీటిని కూడా అరిసెలను వత్తుకున్నట్టే వత్తుకుని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా, మెత్తగా ఉండే అరిసెలు తయారవుతాయి. వీటిని గాలి, తడి తగలకుండ నిల్వ చేసుకోవడం వల్ల చాలా రోజుల వరకు తాజాగా ఉంటాయి. అలాగే వీటిని కాల్చుకునేటప్పుడు నూనె వేడిగా ఉండేలా చూసుకోవాలి. కేవలం పండుగలకే కాకుండా తీపి తినాలనిపించినప్పుడు అప్పుడప్పుడూ ఇలా అరిసెలను తయారు చేసుకుని తినొచ్చు. వీటిని తినడం వల్ల రుచితో పాటు శరీరం కూడా బలంగా తయారవుతుంది.

కేంద్రం పెట్టదు.. అడుక్కోనివ్వదు

(మొదటిపేజి తరువాయి)

పూనుకుంది.

కేటాయింపులు ...ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వం గత ఏనిమిదేండ్లుగా సాగునీటి పథకాలకు భారీ కేటాయింపులు చేస్తూ వస్తున్నది. అయితే కేంద్రం సహకారం లేకపోవడంతో అనుకున్న మేర ఖర్చు చేయలేకపోయింది. నిధుల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తెస్తున్నది. 2014-15 నుంచి 2022-23 దాకా 153508.97 కోట్లు కేటాయించి, రూ.118647.48 కోట్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 34861.49 కోట్లు తక్కువగా చేసింది. బడ్జెటేతర రుణాలను సైతం తెస్తున్నది. కాళేశ్వరం కార్పొరేషన్, పాలమూరు ఎత్తిపోతల, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం సంబంధించి 2015-16 సంవత్సరానికి రూ.80,190.46 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవంలో రూ. 2020-21లో ఈ అంచనాలు రూ.105790.72 కోట్లుగా పెంచారు. దాదాపు రూ. 25000 కోట్లు అధికంగా రివైజ్ చేశారు. 2020 మార్చి నాటికి కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు రూ.63,541.70 కోట్లు. ఇందులో బడ్జెట్ నుంచి రూ.23901.66 కోట్లు ఖర్చు చేశారు. మిగతావి కార్పొరేషన్ ద్వారా రూ.39,640.04 కోట్లు రుణాలు తెచ్చుకున్నవే. కాగా ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి మొత్తం బడ్జెట్ నుంచి రూ.59,413.30 కోట్లు ఖర్చు పెట్టాలని భావించారు. అలాగే రూ.46377.42 కోట్లు రుణాలు తేవాలని ప్రణాళిక.

మూడే కీలకం

కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం ప్రస్తుతం పెట్ ప్రాజెక్టులుగా పరిగణిస్తున్నది. ఈ మూడింటిని రీడిజైన్ చేసి పాత నీటి విధానానికి స్వస్తి చెప్పింది. కాళేశ్వరానికి సంబంధించి 18,25,700 ఎకరాలను కొత్తగా ఆయకట్టు కోసం ప్రాజెక్టును ప్రారంభించారు. ఏడు సెగ్మెంట్లుగా ప్రాజెక్టును నిర్మించారు. పాత ఆయకట్టు స్థిరీకరణకు ఎస్‌ఆర్‌ఎస్‌పీ కింద 968640 ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నీటిని అందిస్తామని చెప్పారు. శ్రీరామసాగర్ వరదకాలువ నుంచి రెండు లక్షల ఎకరాలు, రెండో దశ నుంచి 4.40 లక్షల ఎకరాలు, నిజాంసాగర్ 2.34 లక్షల ఎకరాలు, సింగూరు కింద 40 వేల ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నుంచి సాగునీటిని సమకూరుస్తామన్నారు. మొత్తం 38 లక్షల ఎకరాలకు సాగునీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆయకట్టుకు 225 టీఎంసీల వినియోగంలోకి తేవాలని నిర్ణయించారు. ఇందుకోసం 20 ప్రాజెక్టులు కట్టారు. నీటి నిల్వ సామర్థ్యం 147.71 టీఎంసీలుగా ఉంది.

ఆ మధ్య అనుకోని అవాంతరాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పంపకాలపై పెట్టిన తగాదాల మూలంగా శ్రీశైలం నుంచి అదనపు నీటిని తీసుకోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినా కేంద్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. కాగా కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుని పూర్తిచేయాలని ప్రభుత్వం భావించింది. అయినా సాధ్యంకాలేదు. అప్పులు తిరిగి చెల్లించే గడువు సమీపించింది. సర్కారుకు బ్యాంకులు నోటీసులు సైతం ఇచ్చినట్టు తెలిసింది. అయినా కేంద్రానికి నిధులు ఇచ్చేందుకు మనస్సు రావడం లేదు.

కేంద్రానికి మేమే ఇస్తున్నాం :
రాష్ట్ర ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు

రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి నిధులు ఇస్తున్నది. గత ఏనిమిదేండ్ల కాలంలో దాదాపు రూ. 3. 5 లక్షల కోట్లు కేంద్రానికి పన్నుల రూపంలో ఇస్తే, తిరిగి ఇచ్చింది. రూ. 1.5 లక్షల కోట్లు కూడా లేదు. అలాగే ఆయా పథకాల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన రూ. 45 వేల కోట్లను కేంద్రం ఆపేసింది. బోరుబావులకు మీటర్లు పెట్టడం లేదని ఏడాదికి రూ.6 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలోపు రూ. 30 వేల కోట్లు ఇవ్వలేదని ఇటీవల సంగారెడ్డిలో వ్యాఖ్యానించారు.

అనుమతులు తొందరగా ఇవ్వాలి :
సాగునీటి శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్

రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. కొత్తవాటికి అనుమతులూ రావడం లేదు. దీంతో రోజురోజుకూ ఖర్చులు పెరిగిపోతున్నాయని రాష్ట్ర సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఇటీవల జీఆర్‌ఎంబీ భేటీలో ఈ విషయమై స్పష్టంగా మాట్లాడారు. ఇతర సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని విజప్తి చేశారు.

కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటిపేజి తరువాయి)

ఫెడరేషన్ (సీఐటీయూ) ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన 'రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సంగారెడ్డిలో ముగిసింది. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి బస్టాండ్ వరకు ఆటోలు, ట్రాలీలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నటరాజ్ థియేటర్ సెంటర్‌లో నిర్వహించిన ముగింపు సభలో చుక్క రాములు మాట్లాడారు. రాష్ట్రంలో ఆటో, కారు, టాక్సీ, ట్రాలీ, ప్రయివేట్ బస్సు, లారీ, డీసీఎం, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు.. ఇలా ప్రభుత్వ ప్రయివేటు రవాణా రంగంలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. నెలంతా పనిచేస్తే వచ్చే ఆదాయంలో ముప్పావు వంతు టోల్‌ఫీజులు, పెనాల్టీలు, చలాన్స్‌కే సరిపోతుందని, మిగిలినదాంట్లోనే కుటుంబ వైద్య ఖర్చులు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలకు ఉపయోగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఆర్టీసీలో బస్సులు తగ్గించడం మానుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన రెండు వేతన ఒప్పందాల్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఎన్నికలు జరపకుండా నిరంకుశ ధోరణి ప్రదర్శించడం సరైంది కాదన్నారు. మరో పక్క కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు



ఉపయోగపడేలా మోటర్ వాహన చట్టం-2019 తీసుకొచ్చిందని, దీనివల్ల 15 ఏండ్ల తర్వాత ఏ వాహనమైనా రోడ్డుమీద నడిపే అవకాశంలేదన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి వాళ్ల పాత వాహనాలు కొని నడుపుకునే వీల్లేదన్నారు. మోడీ రోడ్లు, విమానయానాలు, పోర్టులు, వనరుల్ని కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. రవాణా కార్మికులు ఐక్యంగా పోరాడితే చట్టపరమైన సంక్షేమ బోర్డు, ఇతర సదుపాయాల్ని సాధించుకోవచ్చన్నారు.

ఆల్‌ఇండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసేందుకే చేపట్టిన సంఘర్షయాత్ర అనేక అనుభవాలను నేర్పిందన్నారు. ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమైన యాత్ర 24 జిల్లాలు, 49 పట్టణాల్లో 2780 కిలో మీటర్లు పర్యటించామన్నారు. రవాణా కార్మికుల ఇండ్లల్లోనే యాత్ర బృందం బస, భోజనం, టిఫిన్ చేసిందని, ఈ సందర్భంగా కార్మికుల కుటుంబాల స్థితిగతుల్ని పరిశీలించామన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదభావాలు లేకుండా రవాణా కార్మికులందరూ యాత్రకు స్వాగతం పలికారన్నారు. మోడీ మాత్రం మతం పేరిట చిచ్చు రగిల్చుతూ కార్మికులు, కర్షకుల్ని విభజిస్తూ పాలిస్తున్నాడని విమర్శించారు.

ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2019 మోటర్ వాహన చట్టం వల్ల వాహనాలకు యజమానులుగా ఎవరున్నా వాటిని కంపెనీల్లోనే నడపాల్సి వస్తుందన్నారు. కనీసం వాహనం రిపేర్‌కు వస్తే కూడా కంపెనీలే చేస్తాయని, దీని వల్ల మెకానిక్, స్పేర్‌పార్ట్ వ్యాపారం దెబ్బతింటాయన్నారు. పోలీస్, ఆర్టీఏ అధికారుల వేధింపులు, పెనాల్టీలు, చలాన్స్ వ్యతిరేకంగా రాబోయే కాలంలో సమరశీలంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, బీరం మల్లేశం, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, రవాణా రంగ నాయకులు వెంకటేశ్, మధు, మహేందర్, అన్వర్, సాయి, మల్లేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ దాడి

(మొదటిపేజి తరువాయి)

మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు, భారత రాజ్యాంగానికి, పౌరులందరి సమాన హక్కులకు, చట్టపాలనకు బహిరంగ సవాల్ విసురుతున్నా యని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించింది. భగవత్ తీరును నిరసిస్తూ దేశ పౌరులు, లౌకికవాద శక్తులు తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చింది. ఈ అంశంపై పొలిట్‌బ్యూరో బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, "ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని మోహన్ భగవత్ దారుణమైన వ్యాఖ్యలు చేశారు. మైనార్టీలు ఈ దేశంలో సురక్షితంగా ఉండాలంటే 'ఆధిపత్య ఆలోచనలను' వదులుకోవాల్సి ఉంటుందని బెదిరించాడు. హిందువులు యుద్ధంలో ఉన్నారని తెలుపుతూ, ముస్లింలపై విద్వేషాన్ని వెళ్లగక్కాడు. భారతదేశంలో ఒక వర్గానికి వ్యతిరేకంగా హింసకు దిగాలంటూ హిందువులకు పిలుపునిచ్చాడు. అణిగిమణిగి ఉండటానికి ఒప్పుకుంటేనే ముస్లింలు ఇక్కడ ఉండాలన్న గోవాల్కర్, హెగ్డేవార్ భావజాలాన్ని మోహన్ భగవత్ కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా తరుచూ ముస్లింలను టార్గెట్ చేస్తున్నాడు"అని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భగవత్ వ్యాఖ్యల్ని ప్రజలంతా ఖండించాలని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం ప్రాథమిక విలువలపై దాడిగా పేర్కొంది.

మందుకు సేఫ్ లిమిట్ లేదు

న్యూఢిల్లీ : మందు తాగేవారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) షాకింగ్ న్యూస్ చెప్పింది. ఆల్కహాల్‌కు సేఫ్ లిమిట్ (సురక్షిత పరిమితి) లేదని తెలిపింది. దానిని ఎంత తీసుకున్నా.. అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరించింది. ఈ విషయాన్ని డబ్ల్యూహెచ్‌ఓ ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో పొందుపర్చింది. డబ్ల్యూహెచ్‌ఓ తన అధ్యయనంలో పలు విషయాలను వెల్లడించింది.

నూతన విద్యావిధానంతో జాతివిభజన

(మొదటిపేజి తరువాయి)

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి **బొల్లె జగదీశ్వర్‌**కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయంటారు?

తెలంగాణ ఆవిర్భవించిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. గురుకులాలకు ఎక్కువ ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను గాలికొదిలేసింది. పర్ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ 25వ స్థానానికి పడిపోయింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు 'మన ఊరు-మనబడి' పథకంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టింది. ఇది మంచి నిర్ణయం. రూ.7,289 కోట్లతో 12 రకాల మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించింది. మొదటి విడతలో 9,123 బడుల్లో రూ.3,497.62 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించింది. ఇప్పటి వరకు 30 శాతం బడుల్లోనూ పనులు పూర్తికాలేదు. ఇది ప్రచారార్భాటం కోసం కాకుండా ఆచరణలో అమలు జరగాలి. అవసరమైన నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేయాలి.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచేందుకు ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం ఎలాంటి ఫలితాలనిస్తున్నది?

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పడిపోయాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులు మూడో తరగతి పాఠాలను చదవడం లేదు. అక్షరాలు, అంకెలు నేర్పించడం కోసమే తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే అభ్యసనా సామర్థ్యాలు పడిపోవడానికి ఉపాధ్యాయుల బోధన మాత్రమే కారణం కాదు. ఉపాధ్యాయుల కొరత, అధికారుల పర్యవేక్షణ, మౌలిక వసతుల కల్పన వంటివి ప్రభావం చూపుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి. ఇంగ్లీష్ మీడియం బోధన కోసం ప్రత్యేకంగా టీచర్లను నియమించాలి. ఏదైనా కార్యక్రమం ప్రవేశపెట్టే ముందు ఉపాధ్యాయులతో చర్చించాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉండే ఇబ్బందులు ప్రభుత్వానికి అర్థమవుతాయి. కానీ అధికారులు పెత్తందారీ పోకడలతో బలవంతంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం సరైంది కాదు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపడతామంటూ హామీ ఇచ్చినా అమలు చేయడం లేదు. అయినా పోరాటాలు నిర్వహించడం లేదన్న అభిప్రాయం బలంగా ఉన్నది. దీనిపై ఏమంటారు?

యూఎస్‌పీసీ, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాం. చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపట్టాం. అయితే ఉపాధ్యాయులు భౌతికంగా పాల్గొనడం లేదు. ఇంకోవైపు కొన్ని సంఘాలు పోరాట మార్గాన్ని ఎంచుకోవడం లేదు. అందుకే పోరాటాలు తగ్గాయన్న అభిప్రాయం ఉపాధ్యాయుల్లో ఉండొచ్చు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు మాకోసం కాదు. పదోన్నతులిస్తే ఖాళీలు ఏర్పడతాయి. వాటిని భర్తీ చేస్తే నిరుద్యోగులకు మేలు కలగడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ టీచర్లు, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి వచ్చారు. పండితులు, పీఈటీలకు మినహా ఉపాధ్యాయ పదోన్నతులకు ఎలాంటి న్యాయ వివాదం లేదు. అయినా వాటిని ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదు. పదోన్నతులు చేపడితే ఖాళీలు ఏర్పడతాయి కాబట్టి వాటిని భర్తీ చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేక ఇలా చేస్తున్నట్టుగా ఉంది. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

నూతన విద్యావిధానంతో మేలు కలుగుతుందంటూ కేంద్రం చెప్తున్నది. మీరేమో వ్యతిరేకిస్తున్నారు. ఎందుకని?

ఒకే దేశం ఒకే విద్యావిధానం పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్‌ఈపీని తెచ్చింది. మనది ఫెడరల్ వ్యవస్థ. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది. అయినా రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా ఎన్‌ఈపీని కేంద్రం తెచ్చింది. 1968లో కొఠారి కమిషన్ సిఫారసులొచ్చాయి. ఏ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ హయాంలో విద్యావిధానం రూపొందించినా పూర్తిగా అమలు కాలేదు. ఈ రెండింటిపై సమీక్షించకుండానే బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్‌ఈపీని తెచ్చింది. విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలన్నదే లక్ష్యం. పరీక్షల నిర్వహణ పేరుతో కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తగ్గించి ప్రయివేటు, కార్పొరేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్నది. అంబానీ, అదానీలు విద్యారంగంలోకి వచ్చి వ్యాపారం చేస్తారు. అందులో భాగమే జియో యూనివర్సిటీ. మెడిసిన్‌ను కూడా హిందీలో చదవాలనడం సరైంది కాదు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, లౌకికత్వం ఎన్‌ఈపీలో ఎక్కడా లేవు. అందుకే దీన్ని వ్యతిరేకిస్తున్నాం. అయితే ప్రత్యామ్నాయం చూపిస్తున్నాం. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేయాలి.

సీపీఎస్ విధానం రద్దు చేసే అధికారం రాష్ట్రాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఏమంటారు?

సీపీఎస్ విధానం రద్దు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు దీన్ని తెచ్చారు. యూపీఏ ప్రభుత్వం పీఎఫ్‌ఆర్డీఏ చట్టాన్ని చేసింది. ఉమ్మడి ఏపీలో 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకమైన ఉద్యోగులకు సీపీఎస్ విధానం వర్తిస్తుంది. అయితే వారికి సామాజిక భద్రత లేదు. ఉద్యోగులు, ప్రభుత్వ వాటాను షేర్‌మార్కెట్‌లో పెడుతున్నారు. అది ఫైనాన్స్ క్యాపిటల్‌కు ఉపయోగపడుతున్నది. ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదు. రాజస్థాన్, పంజాబ్, ఛత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని నిర్ణయించాయి. సీపీఎస్‌ను అమలు చేసే హక్కు ఉంది తప్ప వెనక్కి వెళ్లే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం. రాష్ట్రంలో 1.50 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి. అనుమతించకపోతే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేంద్రంపై దేశవ్యాప్తంగా పోరాడాలి.

ఈ మహాసభల్లో ఏయే అంశాలు చర్చిస్తారు. భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

భవిష్యత్ తరాలకు విద్యను దూరం చేసే ఎన్‌ఈపీ రద్దు, ఉద్యోగుల సామాజిక భద్రతకు వ్యతిరేకంగా ఉన్న సీపీఎస్ రద్దు కోసం నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తాం. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, నియామకాల కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం. 317 జీవో బాధితులకు విశాల ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో టీఎస్‌యూటీఎఫ్‌కు ప్రాతినిధ్యం ఉంది. అందరి సమస్యలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో సమర్పిస్తాం.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని సాన్‌జాన్ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజలు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సావియోబాబు, ఫాదర్ సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్గా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణకేంద్రంలో దర్గా ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు. సిబ్బందితో పరిశుభ్రత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ సర్పంచ్ దాసి సంతోష్, వెంకటేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట

- తెలంగాణ విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి
- విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడోత్సవ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా వెయ్యి గురుకులాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థిపై 1,20,000 ఖర్చు చేస్తుందన్నారు. 1150 గురుకుల జూనియర్ కళాశాలలు, 85 డిగ్రీ గురుకుల కళాశాలలు, రెండు లా కళాశాలలు, రెండు పీజీ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. మన ఊరు మనబడి



కార్యక్రమం కింద 26వేల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం రూ 7వేల కోట్ల పైచిలుకు నిధులతో అభివృద్ధి చేస్తుందన్నారు ప్రవేటుకు తీసిపోని విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే విధంగా ఈ విద్యా సంవత్సరం ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు క్రీడా పాలసీ కోసం సబ్ కమిటీని ఏర్పాటు చేసి త్వరలో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులలో క్రీడా ఆసక్తిని పెంపొందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిన వారు అసంతృప్తికి గురికాకుండా పట్టుదలతో విజయం వైపుకు దూసుకెళ్లేలా కసితో ఉండాలన్నారు. అనంతరం కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ,జిల్లా పరిషత్ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, గొర్రెల మేకల పెంపకం దారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ కుషన్ష గుప్తా, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జడ్పిటిసి మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూసారం, నీటి లభ్యతపై రైతులకు అవగాహన

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



భూసారాన్ని రక్షించుకోవడం, నీటి లభ్యతను సమర్థవంతంగా వినియోగించుకోవడం పై రైతులకు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అవగాహన కలిగించాలని కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. బుధవారం రాయగిరి క్లస్టర్ ముత్తిరెడ్డిగూడెం రైతు వేదికలో 'క్యాచ్ ద రైన్ వాన నీటిని ఒడిసి పట్టడంలో భాగంగా నేషనల్ వాటర్ మిషన్, వాలంతరి సంయుక్తంగా నిర్వహిస్తున్న నీటి యాజమాన్యం, సంరక్షణపై వ్యవసాయ విస్తరణ అధికారులకు నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేల, నీటి సంరక్షణ - యాజమాన్యం పై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూసారాన్ని పరిరక్షించడం, నీటి సంరక్షణ చాలా ముఖ్యమని, నేల సంరక్షణ చేయడం, ఫార్మ్ పాండ్స్ నిర్మించుకోవడం, మల్చింగ్‌లో నేలను కప్పి ఉంచడం వంటి చర్యలు సేద్యానికి బాగా ఉపయోగపడతాయన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ మాట్లాడుతూ సేద్యంలో నీటి పొదుపుపై రైతులకు అవగాహన కలిగించడం, పలు పంటల్లో బిందు, తుంపరుల సేద్యం చేపట్టడం వంటి అన్ని అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలంతరి డైరెక్టరు డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ, నేల నీటి యాజమాన్యంలో వాలంతరి పలు పరిశోధనా ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, నేల కోతకు గురి కాకుండా ఆపడం, పారే నీటికి అడ్డు కట్ట వేయడం వంటి చర్యలతో సుస్థిర వ్యవసాయం సాధ్యమన్నారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం, చిరు ధాన్యాల ప్రాముఖ్యత, వివిధ ఇంటర్వెన్షన్స్ స్పిట్ పద్ధతి ద్వారా ఎరువుల వాడకం, ఒక్కొక్క క్లస్టర్ ఎఇఓకు వంద ఎకరాలు, పీఎస్‌బీ వాడకం క్లస్టర్‌కు వంద ఎకరాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.యలమందారెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి లు దేవ్ సింగ్, వెంకటేశ్వరరావు, పద్మావతి, వాలంతరి అసిస్టెంట్ డైరెక్టరు సునీత, భువనగిరి మండల వ్యవసాయ అధికారి పావని, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 13,14వ తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మండలకేంద్రంలోని ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయం వద్ద ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, నేరేడుచర్ల మండల కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి అక్కయ్య, పాలకీడు మండల కమిటీ అధ్యక్షులు శ్రీనయ్య ప్రధాన కార్యదర్శి వీరయ్య, గరిడేపల్లి మండల కమిటీ అధ్యక్షులు సైదిరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్.శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వరరావు, బి.వెంకటనర్సయ్య, ఎస్.నర్సింహారావు, కె.సైదులు, డి.ఉపేందర్, చల్లా వెంకటేశ్వరరావు, వి.రమేష్, వి.వరప్రసాద్, వి.మాధవి అన్నపూర్ణ, కల్పన, యాదగిరి, నాగార్జున నవీన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో డీఎస్ఓ తనిఖీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్గొండ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 48ని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు. నల్గొండ జిల్లాలోని అన్ని రేషన్ షాపులు ద్వారా పీడీఎఫ్ బియ్యం పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. ఒక్కొక్క యూనిట్ కి 5 కేజీల చొప్పున, అంత్యోదయ కార్డుకు 35 కేజీలు, అన్నపూర్ణ కాటికి 10 కేజీల చొప్పున కాటుదారులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. సకాలంలో రేషన్ దుకాణాలు తెరవని రేషన్ డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విధిగా రేషన్ దుకాణాలను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.

కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి పరిశీలించారు. బుధవారం పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కార్యక్రమానికి సంబంధించి నటువంటి పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తొలి రోజు నల్లగొండ పట్టణంలోని 10, 25, 32, 35, 42, 44 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా 44వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కమ్యూనిటీ హాలులో మరుగుదొడ్ల సౌకర్యం లేనందున వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ వెంట డిఇలు అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏ ఈ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, మూర్తుజ, శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ, శానిటరీ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వృత్తి శిక్షణతో మహిళలు స్వయంఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి,మున్సిపల్‌చైర్మెన్ తిరునగర్ భార్గవ్ కోరారు.బుధవారం పట్టణంలోని 43వ వార్డు సీతారాంపురంలో తెలంగాణ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణాకేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.మహిళలు ఇంటికి పరిమితం కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలన్నారు. ముస్లిం మహిళలు స్వయంఉపాధి పొందే విధంగా శిక్షణ తీసుకోవాలన్నారు.ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయంఉపాధి పొందాలన్నారు. ముస్లిముల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ముస్లిములను ఆదుకుంటుందన్నారు.తెలిపారు.మండలంలో ఏడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి శ్మశానవాటిక కోసం కేటాయించామని చెప్పారు.త్వరలోనే షాదీఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్పొరేషన్ కింద మంజూరైన రుణాలు పేద ముస్లిములకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం అతిథులను శాలువా, పూలదండలతో సత్కరించారు. సొసైటీ అధ్యక్షులు అహ్మద్ చావూస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంఎ సలీం, ఇలియాజ్, ఉదయభాస్కర్, ముస్లిం మతపెద్దలు మగ్దుమ్‌మౌలానా, మౌలానా వలీయుల్లా, ముఫ్తిఇమ్రాన్, మీనా కాలేజీ చైర్మెన్ మహ్మద్, మజీదే అరఫత్ అధ్యక్షులు హఫీజ్‌ఉద్దీన్‌పాషా, హఫీజ్‌జావీద్, అష్రాఫ్, అతవల్‌రహమాన్, బీఆర్ఎస్ ఎండి ఖాదర్, అమృత సత్యం, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలి

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ -చిట్యాలటౌన్

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీబియ్యాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని కేజీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయమును తెలంగాణ ప్రభుత్వం యథావిధిగా అమలు చేయడం వలన 95 లక్షల కుటుంబాల ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంను వెనక్కి తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేజీ సబ్సిడీ బియ్యంను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, పాత రేషన్ కార్డులలో తీసుకోవడానికి వీలు లేకుండా మీ సేవ వెబ్ సైట్ ని బ్లాక్ చేయడం వల్ల లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అర్హులు అనేకమంది రేషన్ కు దూరంగా నెట్టి వేయబడ్డారని నిరంతరం రేషన్ కార్డులు పొందే విధంగా మీ సేవలో వెబ్ సైట్ ఓపెన్ గా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి,జిట్ట నగేష్,శ్రీనివాస్,రాజయ్య, పెద్దులు, కుమారస్వామి,రాములు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్



కేతెపల్లి

కేతెపల్లి : సబ్సిడీ బియ్యం ఎత్తివేయడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ డి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో సబ్సిడీ బియ్యాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమే అవుతుందని చెప్పారు. అందరికీ కూడు గుడ్డ నివాసం అందించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల కార్యదర్శి చెవు గోని నాగయ్య వీరబోయిన సౌదయ్య బండమీది అంజయ్య మన్యం దుర్గయ్య పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిత్యజీవితంలో భాగం కావాలి

- ఏసీపీ నూకల ఉదయ్ రెడ్డి

నవతెలంగాణ- చౌటుప్పల్‌రూరల్



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని చౌటుప్పల్ ఏసీపీ నూకల ఉదయ్ రెడ్డి అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంతంగి టోల్ ప్లాజా 34వ రోడ్డు భద్రత వారోత్సవాలను బుధవారం ప్రారంభించారు. భద్రత వారోత్సవాలపై ముద్రించిన కరపత్రాలను, స్టిక్కర్లను ఆవిష్కరించారు.రహదారి భద్రతపై ప్రతి ఏటా జనవరి11నుండి17 వరకు అవగాహన కల్పిస్తూ జరిగే సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ శాఖ నుండి కృషి జరుగుతుందని తెలిపారు. బైకులపై ప్రయాణాలు చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. జీఎంఆర్ సంస్థ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మల్లికార్జున్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, విజయ్ కుమార్, ఎస్సై ఖైదా అనిల్, సర్పంచ్ బాతురాజు సత్యం, నాయ్ ప్రతినిధి సొంగ విజయ్,ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, భాను ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, రాజేందర్, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమేకమై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.బుధవారం పట్టణంలోని పెరికహాస్టల్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా మన పట్టణపరిధిలో కూడా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ లోకాన్ని చూడడానికి, అర్థం చేసుకోవడానికి అత్యంత ప్రధానం దృష్టి అని, అంధత్వం నివారించడానికే కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి మధుసూదన్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మేనేజరు రమేశ్, వైద్యాధికారి విజయ్, కౌన్సిలర్లు పెండెంవెంకటేశ్వర్లు, గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు, కందుల కోటేశ్వర రావు, సామినేనినరేష్, ధరావత్ కైలాసస్వామినాయక్, తీపిరిశెట్టిసుశీలరాజు, షేక్ మదార్‌సాహెబ్, కట్టెబోయినశ్రీను, మహ్మద్‌ఖాజా, ఆర్ఓ విజయేందర్‌రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ హేమెందర్ గౌడ్ కోరారు. బుధవారం కంటి వెలుగు అవగాహనా సదస్సును మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్‌కాటంరాజు ,కమిషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి ,కౌన్సిలర్ ఆవుల మమత సాయి యాదవ్ , కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,హెల్త్ డిపార్ట్‌మెట్ ఆర్తో డాక్టర్ వంశీ ,పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు ,మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



జిల్లా గ్రామీణ అభివృద్ధి ,పంచాయతీ రాజ్ వ్యవస్థ పైఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరైన ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డిని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మండల పరిషత్ ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి , వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఎంపీడీవో గుండగోని యాదగిరి ఎంపీ ఓ.సత్యనారాయణ సర్పంచులు, ,ఎంఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు పోటీలు దోహదం

- మోత్కూరు మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి



నవతెలంగాణ-మోత్కూరు

- మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు చాలా అరుదుగా ఉంటారు. ఈ సంస్థ నుండి ఒకేసారి 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలు వస్తున్నాయనేసరికి చాలా హ్యాపీగా ఫీలయ్యాను. పండగ ఎన్ని సినిమాలైనా తీసుకుంటుంది. ఒక రోజు గ్యాప్ ఇస్తే గనుక ఏ సినిమా రెవెన్యూ ఆ సినిమాకి ఉంటుంది. అందుకే నేనే వెనుకకు జరుగుతానని చెప్పాను.
- టికెట్ రేటుని రూ. 25 పెంచుకునే వెసులుబాటు ఏపీ ప్రభుత్వం కల్పించింది. అలాగే ఆరు షోలు వేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించినందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు ధన్యవాదాలు.
- జీవితాంతం సినిమాతో మమేకం అవ్వాలనే ఉంది. ఈ విషయంలో హాలీవుడ్ స్టార్, దర్శకుడు క్లింట్ ఈస్ట్‌వుడ్ నాకు స్ఫూర్తి. సందర్భం, అవకాశం లభిస్తే కచ్చితంగా దర్శకత్వం వహిస్తా.



'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ప్రతిష్టాత్మక గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కడం ఆనందంగా ఉంది. చిత్ర టీమ్‌కు నా అభినందనలు. ఇదొక చారిత్రక విజయం. దేశం గర్వించే విజయమిది.
- చిరంజీవి

ఆర్‌ఆర్‌ఆర్‌కు అరుదైన గౌరవం


కీరవాణి, రామ్‌చరణ్, రాజమౌళి, ఎన్టీఆర్

అంతర్జాతీయ స్థాయిలో 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుంటూ ఆస్కార్ అవార్డులకు ఒక్క అడుగు దూరంలో ఉంది. ఇందులో భాగంగా ఈ సినిమా 'గోల్డెన్ గ్లోబ్' వంటి మరో విశిష్ట పురస్కారాన్ని తన ఖాతాలో వేసుకుని అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది.

ఒరిజినల్ సాంగ్ విభాగానికిగానూ 'ఆర్‌ఆర్‌ఆర్' నుంచి 'నాటు నాటు' పాటకు ఈ పురస్కారం వరించింది. బుధవారం కాలిఫోర్నియాలోని ది బెవర్లీ హిల్టన్ వేదికగా జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు.

'నాటు నాటు'కు పురస్కారం ప్రకటించిన తరుణంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి చప్పట్లు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న కీరవాణి మాట్లాడుతూ, 'గోల్డెన్ గ్లోబ్‌ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవడం మరింత ఆనందంగా ఉంది. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి. పాటలో భాగస్వామ్యమైన రాహుల్ సిప్లిగంజ్‌కి ధన్యవాదాలు. నా శ్రమను, నాకు మద్దతు ఇచ్చిన వారిని నమ్ముకున్నాను. ఈ పాట విషయంలో నా తనయుడు కాలభైరవ అద్భుత సహకారం అందించాడు' అని తెలిపారు.

'నాటు నాటు' పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించగా, ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు.

ఆటలు

సిరీస్‌పై కన్నేసి..!

- శ్రీలంకతో భారత్ రెండో వన్డే నేడు
- మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

ఈడెన్‌గార్డెన్స్‌లోనే వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. గువహటిలో ఏకపక్ష విజయం సాధించిన రోహిత్‌సేన.. నేడు కోల్‌కతలో శ్రీలంకపై మరో మెరుపు విజయానికి రంగం సిద్ధం చేసుకుంది. భారత టాప్ ఆర్డర్ దూకుడు ఆతిథ్య జట్టుకు ఉత్సాహం ఇస్తుండగా.. నాయకుడు శనక మెరుపు ప్రదర్శనలు శ్రీలంక శిబిరంలో ఆశలు చిగురింపజేస్తున్నాయి. సిరీస్ కోసం భారత్, సమం కోసం శ్రీలంక నేడు ఈడెన్ గార్డెన్స్‌లో రెండో వన్డేకు సిద్ధమవుతున్నాయి.



నవతెలంగాణ-కోల్‌కత :

భారత్, శ్రీలంక చివరగా ఈడెన్‌గార్డెన్స్‌లో తలపడిన వన్డే (2014) మ్యాచ్‌లో రోహిత్ శర్మ రికార్డు 264 పరుగుల ద్వి శతకం బాదాడు. గువహటి తొలి వన్డేలో రోహిత్ శర్మ మెగా ఇన్నింగ్స్ దిశగా సాగాడు. గాయం నుంచి కోలుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావటం భారత్‌కు సానుకూలం. ఇక బ్యాటర్లు మూకుమ్మడిగా విఫలమవుతున్న వేళ శ్రీలంక కెప్టెన్ దసున్ శనక అద్వితీయ ప్రదర్శన చేస్తున్నాడు. లోయర్ ఆర్డర్‌లో శనక మెరుపులకు.. టాప్ ఆర్డర్‌లో మరో బ్యాట్ జతకలిస్తే ఈడెన్‌గార్డెన్స్‌లో పోరు కాస్త ఆసక్తికరంగా మారనుంది. సొంతగడ్డపై భారత్ మరోసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. భారత్, శ్రీలంక రెండో వన్డే పోరు నేడు.

ఈడెన్‌లోనే ముగిస్తారా? :

బంగ్లాదేశ్ చేతిలో వన్డే సిరీస్ ఓటమి అనంతరం.. స్వదేశంలో భారత్ పూర్తి భిన్నమైన ప్రదర్శన చేసింది. సుదీర్ఘ విరామం అనంతరం టాప్-3 బ్యాటర్లు పరుగులు మోత మోగించారు. బౌలర్లు కలిసికట్టుగా వికెట్ల వేట సాగించారు. లోయర్ ఆర్డర్ విలువైన పరుగులు జోడించింది. కొంతకాలంగా పేలవంగా రాణిస్తున్న రోహిత్ శర్మ ప్రియ ప్రత్యర్థి శ్రీలంకపై జూలు విదిల్చాడు. అచ్చొచ్చిన ఈడెన్‌లో కలిసొచ్చే ప్రత్యర్థిపై నేడు మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు రోహిత్. ఇషాన్ కిషన్ స్థానంలో తుది జట్టులో నిలిచిన శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. పరుగుల వేటలో వేగం తగ్గినా.. రోహిత్‌తో కలిసి మెప్పించాడు. ఇక విరాట్ కోహ్లి కెరీర్ 45వ వన్డే సెంచరీతో అలరించాడు. ఆ జోరు ఈడెన్‌లోనూ చూపిస్తాడేమో చూడాలి. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ సైతం మంచి ప్రదర్శన చేశారు. కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో చోటు కోసం వేచి చూడాల్సిందే. ఇక బౌలింగ్ విభాగంలో యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్ పురోగతి సాధించాడు. ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ మిడిల్ ఓవర్లలో చక్కగా రాణించాడు. నియంత్రణ సాధించినా.. వైవిధ్యంపై దృష్టి పెటాల్సి ఉంది. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమిలతో కలిసి మాలిక్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. అక్షర్ పటేల్‌కు తోడుగా చాహల్ ఉంటాడా? లేదా కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి.

పుంజుకుంటారా? :

తొలి వన్డేలో శ్రీలంక తేలిపోయినా.. పర్యాటక జట్టు శిబిరంలో సానుకూల అంశాలు ఉన్నాయి. ఓపెనర్ నిశాంక అర్థ సెంచరీ సాధించాడు. ధనంజయ డిసిల్వ 40 బంతుల్లో 47 పరుగులు చేశాడు. కెప్టెన్ దసున్ శనక అజేయ సెంచరీ కొట్టాడు. కొండంత లక్ష్య ఛేదనలో లంకేయులు రేసు నుంచి నిష్క్రమించినా.. 320-340 పరుగుల ఛేదన భిన్నంగా ఉండేది. నేడు ఈడెన్‌గార్డెన్ వన్డేకు శ్రీలంక తుది జట్టులో మార్పులు చేర్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. సిరీస్‌పై ఆశలు సజీవంగా నిలవాలంటే శ్రీలంక బౌలర్లు స్ఫూర్తిదాయక ప్రదర్శన చేయాలి. ఇక శ్రీలంక స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగ అంచనాలను అందుకోలేదు. వన్డే ఫార్మాట్‌లో హసరంగ గణాంకాలు ఆకట్టుకునేలా లేవు. 35 వన్డేల్లో 36.51 సగటుతో 39 వికెట్లు పడగొట్టాడు. అయినా, జట్టులో అతడే అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్. దీంతో శ్రీలంకకు హసరంగ అటు బ్యాట్‌తో, ఇటు బంతితో కీలకం కానున్నాడు. మహీశ్ తీక్షణ, చామిక కరుణరత్నె సైతం అంచనాలకు తగినట్టుగా రాణించాల్సి ఉంది.

పిచ్, వాతావరణం :

సుమారు ఐదేండ్ల విరామం అనంతరం ఈడెన్ గార్డెన్స్ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ మ్యాచ్‌లో భారత్ 252కు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా ఛేదనలో 202 పరుగులకే కుప్పకూలింది. నేడు వన్డే మ్యాచ్‌కు వర్షం సూచనలు లేవు. కానీ అతి శీతల వాతావరణం ఉండనుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, మహ్మద్ షమి, ఉమ్రాన్ మాలిక్, మహ్మద్ సిరాజ్, యుజ్వేంద్ర చాహల్.

శ్రీలంక : నిశాంక, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వ, దసున్ శనక (కెప్టెన్), వానిందు హసరంగ, దునిత్ వెల్లెంగె, చామిక కరుణరత్నె, కసున్ రజిత, దిల్షాన్ మధుశంక.

హైదరాబాద్ చిత్తు చిత్తుగా!

- ఇన్నింగ్స్ 57 పరుగుల తేడాతో ఓటమి



నవతెలంగాణ,హైదరాబాద్

రంజీ ట్రోఫీలో హైదరాబాద్ నాల్గో పరాజయం మూటగట్టుకుంది. మ్యాచ్ మ్యాచ్‌కు మరింత దిగజారిన హైదరాబాద్ ప్రదర్శన.. ఎలైట్ గ్రూప్-బిలో సౌరాష్ట్రతో మ్యాచ్‌కు మరింత దిగజారింది. జింఖానా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ రెండు రోజుల్లోనే పరాజయం పాలైంది. తొలుత తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 79 పరుగులకు కుప్పకూలింది. సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 327 పరుగుల భారీ స్కోరు చేసింది. హార్విక్ దేశాయ్ (81), చిరాగ్ జాని (68), షెల్డన్ జాక్సన్ (59), ధర్మేంద్రసిన్హ జడేజా (40)లు రాణించటంతో తొలి ఇన్నింగ్స్‌లో సౌరాష్ట్ర భారీ ఆధిక్యం దక్కించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. లంచ్‌కు ముందు రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన హైదరాబాద్ లంచ్ విరామ సమయానికి ఐదు వికెట్లు చేజార్చుకుంది. టీ విరామానికి ముందే హైదరాబాద్ ఆలౌట్ ఇన్నింగ్స్ 57 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. టి. సంతోష్ గౌడ్ (58, 125 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), చందన్ సహాని (49, 40 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), భవేశ్ సేత్ (30), రవితేజ (20) హైదరాబాద్ ఓటమి అంతరాన్ని తగ్గించారు. ఐదు మ్యాచుల్లో నాలుగు ఓటములతో హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో చివరి స్థానానికి పరిమితమైంది.

సింధు పరాజయం

- మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్



కౌలాలంపూర్ : భారత స్టార్ షట్లర్ పి.వి సింధు పునరాగమనంలో తడబాటుకు గురైంది. గాయంతో కామన్‌వెల్త్ గేమ్స్ తర్వాత నుంచీ షటిల్ కోర్టుకు దూరమైన సింధు.. సుదీర్ఘ విరామం అనంతరం మలేషియా ఓపెన్‌లో రీ ఎంట్రీ ఇచ్చింది. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు మూడు గేముల మ్యాచ్‌లో పరాజయం పాలైంది. తొలి రౌండ్ మ్యాచ్‌లో 12-21, 21-10, 15-21తో రియో ఒలింపిక్స్ చాంపియన్ కరొలినా మారిన్ (స్పెయిన్) చేతిలో ఓటమి చెందింది. తొలి గేమ్‌లో ఓడిన సింధు.. రెండో గేమ్‌లో పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మారిన్ పైచేయి సాధించింది. 21-16తో మూడో గేమ్ నెగ్గి తర్వాతి రౌండ్‌కు చేరుకుంది. ఆరో సీడ్‌గా బరిలోకి దిగిన సింధుపై విజయంతో అన్‌సీడెడ్ మారిన్ ముఖాముఖి రికార్డును 10-5కు మెరుగుపర్చుకుంది. కిదాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్ సైతం మలేషియా ఓపెన్ నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

పృథ్వీ షా 379

అస్సాంతో ముంబయి రంజీ మ్యాచ్



గువహటి : ముంబయి చిన్నోడు పృథ్వీ షా (379, 383 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్స్‌లు) ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో అస్సాం బౌలర్లను ఊచకోత కోసిన పృథ్వీ షా 49 ఫోర్లు, 4 సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించాడు. కెప్టెన్ అజింక్య రహానె (191, 302 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ సెంచరీతో కదం తొక్కటంతో అస్సాంపై రంజీ మ్యాచ్‌లో ముంబయి భారీ స్కోరు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 687/4 వద్ద ముంబయి డిక్లరేషన్ ప్రకటించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి అస్సాం తొలి ఇన్నింగ్స్‌లో 129/1తో ఎదురీదుతుంది. అస్సాం మరో 558 పరుగుల తొలి ఇన్నింగ్స్ వెనుకంజలో కొనసాగుతోంది.



భారత్, న్యూజిలాండ్ వన్డే మ్యాచ్ 13 నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు

హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు అజహరుద్దీన్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్ :

'గతంలో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకున్నాం. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భారత్, న్యూజిలాండ్ వన్డేకు మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఆన్‌లైన్ పద్ధతిలోనే పూర్తి టికెట్లు అమ్మకానికి ఉంచుతాం. బ్లాక్‌మార్కెట్‌లోకి టికెట్లు వెళ్లకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉన్నాయనే విషయం అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేస్తామని' హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అజహరుద్దీన్ అన్నారు. జనవరి 18న హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ తొలి వన్డేలో తలపడనున్నాయి. వన్డే మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను బుధవారం జరిగిన మీడియా సమావేశంలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అజహరుద్దీన్, మాజీ కార్యదర్శి ఆర్. విజయానంద్, సుప్రీంకోర్టు నియమిత పర్యవేక్షణ కమిటీ సభ్యుడు వంక ప్రతాప్‌లు వెల్లడించారు. రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్, క్రీడాశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలను కలిసిన అజహరుద్దీన్, విజయానంద్, వంక ప్రతాప్‌లు వన్డే మ్యాచ్‌ను సజావుగా నిర్వహించేందుకు సహాయ, సహకారం అందించాలని కోరారు.

జనవరి 13 నుంచి టికెట్లు : భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే టికెట్లను జనవరి 13 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. జనవరి 13 నుంచి 16 వరకు నాలుగు విడతలుగా టికెట్లను పేటీఎం వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో అందుబాటులోకి తేనున్నారు. జనవరి 13న సాయంత్రం 5 గంటలకు తొలి విడతగా 6 వేల టికెట్లు, జనవరి 14న సాయంత్రం 5 గంటలకు రెండో విడతగా 7 వేల టికెట్లు, జనవరి 15న సాయంత్రం 5 గంటలకు మూడో విడతగా 7 వేల టికెట్లు సహా జనవరి 16న సాయంత్రం 5 గంటలకు నాల్గో విడతగా మిగిలిన మొత్తం టికెట్లను ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచనున్నారు.

ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఎల్బీ స్టేడియం, గచ్చిబౌలి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఫిజికల్ టికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ కౌంటర్ల వద్దకు ప్రవేశం కల్పించనున్నారు. ఆన్‌లైన్‌లో ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు టికెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉంది.

కాంప్లిమెంటరీ టికెట్లు 9695 : ఉప్పల్ క్రికెట్ స్టేడియం సీటింగ్ సామర్థ్యం 39112. ఇందులో నుంచి కాంప్లిమెంటరీ (ఉచితం) పాసుల రూపంలో 9695 టికెట్లు ఇవ్వనున్నారు. ఇవి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండవు. హెచ్‌సీఏ స్వయంగా అందిస్తుంది. మిగిలిన 29417 టికెట్లను ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టనున్నారు. సెప్టెంబర్‌లో భారత్, ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్ అనుభవాల దృష్ట్యా ఈ వన్డే మ్యాచ్‌కు ఆఫ్‌లైన్ పద్ధతిలో టికెట్లను అమ్మటం లేదు. హెచ్‌సీఏ క్లబ్ కార్యదర్శులు సైతం గరిష్టంగా 10 టికెట్లను మాత్రమే కొనుగోలు చేసేలా పరిమితి విధించారు.

టికెట్ ధర రూ.850 నుంచి.. : భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే మ్యాచ్‌కు పలు విభాగాలుగా ధరలను నిర్ణయించారు. పెవిలియన్ టెర్రస్ టికెట్ల ధరలను రూ.850, రూ.1000, రూ.1250గా నిర్ణయించారు. ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ టికెట్ ధరలను రూ.2500, రూ.5000, రూ.7500, రూ.9000, రూ.10000లుగా సీటింగ్ పొజిషన్ ఆధారంగా తేల్చారు. ఇక కార్పోరేట్ బాక్సుల టికెట్ ధరలు రూ. 17,700, రూ.20,650గా నిర్ణయించారు.

14న రానున్న కివీస్ ఆటగాళ్లు : హైదరాబాద్‌లో జనవరి 18న జరుగనున్న తొలి వన్డే కోసం న్యూజిలాండ్ జట్టు ఈ నెల 14న హైదరాబాద్‌కు చేరుకోనుంది. 15 సాయంత్రం నుంచి కివీస్ క్రికెటర్లు ప్రాక్టీస్ సెషన్‌లో సాధన చేయనున్నారు. జనవరి 16న భారత జట్టు గువహటి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రానుంది. 17న న్యూజిలాండ్ మధ్యాహ్నం సెషన్లో ప్రాక్టీస్ చేయనుండగా.. భారత జట్టు అదే రోజు సాయంత్రం సెషన్లో సాధన చేయనుంది. ఈ మేరకు ఇరు జట్ల బస, సాధనకు హెచ్‌సీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని సాన్‌జాన్ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజలు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సావియోబాబు, ఫాదర్ సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

గురువారం 12 జనవరి 2023

దర్గా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణకేంద్రంలో దర్గా ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు. సిబ్బందితో పరిశుభ్రత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ సర్పంచ్ దాసి సంతోష్, వెంకటేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట

- తెలంగాణ విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి
- విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడోత్సవ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా వెయ్యి గురుకులాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థిపై 1,20,000 ఖర్చు చేస్తుందన్నారు. 1150 గురుకుల జూనియర్ కళాశాలలు, 85 డిగ్రీ గురుకుల కళాశాలలు, రెండు లా కళాశాలలు, రెండు పీజీ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. మన ఊరు మనబడి



కార్యక్రమం కింద 26వేల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం రూ 7వేల కోట్ల పైచిలుకు నిధులతో అభివృద్ధి చేస్తుందన్నారు ప్రవేటుకు తీసిపోని విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే విధంగా ఈ విద్యా సంవత్సరం ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు క్రీడా పాలసీ కోసం సబ్ కమిటీని ఏర్పాటు చేసి త్వరలో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులలో క్రీడా ఆసక్తిని పెంపొందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిన వారు అసంతృప్తికి గురికాకుండా పట్టుదలతో విజయం వైపుకు దూసుకెళ్లేలా కసితో ఉండాలన్నారు. అనంతరం కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ,జిల్లా పరిషత్ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, గొర్రెల మేకల పెంపకం దారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ కుషఫు గుప్తా, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జడ్పిటిసి మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 13,14వ తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మండలకేంద్రంలోని ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయం వద్ద ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, నేరేడుచర్ల మండల కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి అక్కయ్య, పాలకీడు మండల కమిటీ అధ్యక్షులు శ్రీనయ్య ప్రధాన కార్యదర్శి వీరయ్య, గరిడేపల్లి మండల కమిటీ అధ్యక్షులు సైదిరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్.శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వరరావు, బి.వెంకటనర్సయ్య, ఎస్.నర్సింహారావు, కె.సైదులు, డి.ఉపేందర్, చల్లా వెంకటేశ్వరరావు, వి.రమేష్, వి.వరప్రసాద్, వి.మాధవి అన్నపూర్ణ, కల్పన, యాదగిరి, నాగార్జున నవీన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో డీఎస్ఓ తనిఖీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్గొండ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 48ని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు. నల్గొండ జిల్లాలోని అన్ని రేషన్ షాపుల ద్వారా పీడీఎఫ్ బియ్యం పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. ఒక్కొక్క యూనిట్ కి 5 కేజీల చొప్పున, అంత్యోదయ కార్డుకు 35 కేజీలు, అన్నపూర్ణ కాటికి 10 కేజీల చొప్పున కాటుదారులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. సకాలంలో రేషన్ దుకాణాలు తెరవని రేషన్ డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విధిగా రేషన్ దుకాణాలను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.

కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి పరిశీలించారు. బుధవారం పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కార్యక్రమానికి సంబంధించి నటువంటి పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తొలి రోజు నల్లగొండ పట్టణంలోని 10, 25, 32, 35, 42, 44 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 44వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కమ్యూనిటీ హాలులో మరుగుదొడ్ల సౌకర్యం లేనందున వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ వెంట డిఇలు అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏ ఈ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, ముర్తుజ, శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ, శానిటరీ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలి

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ -చిట్యాలటౌన్

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీబియ్యాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని కేజీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయమును తెలంగాణ ప్రభుత్వం యథావిధిగా అమలు చేయడం వలన 95 లక్షల కుటుంబాల ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంను వెనక్కి తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేజీ సబ్సిడీ బియ్యంను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, పాత రేషన్ కార్డులలో తీసుకోవడానికి వీలు లేకుండా మీ సేవ వెబ్ సైట్ ని బ్లాక్ చేయడం వల్ల లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అర్హులు అనేకమంది రేషన్ కు దూరంగా నెట్టి వేయబడ్డారని నిరంతరం రేషన్ కార్డులు పొందే విధంగా మీ సేవలో వెబ్



చిట్యాలటౌన్

సైట్ ఓపెన్ గా ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి,జిట్ట నగేష్,శ్రీనివాస్,రాజయ్య, పెద్దులు, కుమారస్వామి,రాములు పాల్గొన్నారు.

కేతెపల్లి : సబ్సిడీ బియ్యం ఎత్తివేయడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ డి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో సబ్సిడీ బియ్యాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమే అవుతుందని చెప్పారు. అందరికీ కూడు గుడ్డ నివాసం అందించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల కార్యదర్శి చెవు గోని నాగయ్య వీరబోయిన సౌదయ్య బండమీది అంజయ్య మన్యం దుర్గయ్య పాల్గొన్నారు.



కేతెపల్లి

రోడ్డు భద్రత నిత్యజీవితంలో భాగం కావాలి

- ఏసీపీ నూకల ఉదయ్ రెడ్డి

నవతెలంగాణ- చౌటుప్పల్‌రూరల్



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని చౌటుప్పల్ ఏసీపీ నూకల ఉదయ్ రెడ్డి అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంతంగి టోల్ ప్లాజా 34వ రోడ్డు భద్రత వారోత్సవాలను బుధవారం ప్రారంభించారు. భద్రత వారోత్సవాలపై ముద్రించిన కరపత్రాలను, స్టిక్కర్లను ఆవిష్కరించారు.రహదారి భద్రతపై ప్రతి ఏటా జనవరి11నుండి17 వరకు అవగాహన కల్పిస్తూ జరిగే సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ శాఖ నుండి కృషి జరుగుతుందని తెలిపారు. బైకులపై ప్రయాణాలు చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. జీఎంఆర్ సంస్థ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మల్లికార్జున్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, విజయ్ కుమార్, ఎస్సై ధైదా అనిల్, సర్పంచ్ బాతురాజు సత్యం, నాయ్ ప్రతినిధి సొంగ విజయ్,ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, భాను ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, రాజేందర్, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

జిల్లా గ్రామీణ అభివృద్ధి ,పంచాయతీ రాజ్ వ్యవస్థ పైఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరైన ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డిని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మండల పరిషత్ ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి , వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఎంపీడీవో గుండగోని యాదగిరి ఎంపీ ఓ.సత్యనారాయణ సర్పంచులు, ,ఎంఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు పోటీలు దోహదం

- మోత్కూరు మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి



నవతెలంగాణ-మోత్కూరు

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు గ్రామీణ క్రీడా పోటీలు ఎంతో దోహదం చేస్తాయని మోత్కూరు మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, ఎస్ఐ వి.జానకిరాంరెడ్డి అన్నారు. మోత్కూరు గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 20, 21, 22 వరకు స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల వాల్ పోస్టర్లను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో సీనియర్ కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్యారమ్, స్కూల్ లెవల్ జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నామని, సీనియర్ కబడ్డీలో ప్రథమ బహుమతి రూ.40 వేలు, ద్వితీయ రూ.30 వేలు, తృతీయ రూ.20 వేలు, చతుర్ధ రూ.10 వేలు, వాలీబాల్ ప్రథమ రూ.20 వేలు, ద్వితీయ రూ.10 వేలు, షటిల్ ప్రథమ రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు, క్యారమ్ ప్రథమ రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు,స్కూల్ లెవల్ జూనియర్ కబడ్డీ ప్రథమ రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేల బహుమతులు, షీల్డు అందజేస్తామని, వివరాలకు 9949632027, 9908455081, 8106484773లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్రి అనిల్ కుమార్, మెంట నగేష్, యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి నాగేష్, ఉపాధ్యక్షులు కూరెళ్ల నరేష్ కూరెళ్ల చిన్న సామేల్, రమేష్, అశోక్, ప్రకాష్, రాజు, ఆదిత్య, వేణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వాలి

నవతెలంగాణ- నకిరేకల్

పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ ముఖ్యుల సమావేశం మర్రి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇచ్చే బియ్యంలో కేజీ బియ్యాన్ని తగ్గించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేషన్ ఇచ్చే ఈపాస్ మిషన్ లో సాంకేతిక కారణాలను సరిచేసి వెంటనే పేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బహు రోజు ఇందిరా, పుట్ట సత్తయ్య చిన్నబోయిన నాగమణి, పొన్నాల శశికళ, వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదీప్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - అడ్డగూడూరు

మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ప్రదీప్‌కు అర్థశాస్త్రం విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో రోల్ ఆఫ్ఎన్ జీఓస్ ఇన్ వాటర్ షెడ్ డెవలప్మెంట్‌పై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ప్రకటించారు. వాటర్ షేడ్స్ వల్ల నీటి సుస్థిరత పెరిగి రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి అని డాక్టర్ ప్రదీప్ తెలిపారు. ప్రదీప్‌కు అడ్డగూడూరు గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

భూసారం, నీటి లభ్యతపై రైతులకు అవగాహన

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



భూసారాన్ని రక్షించుకోవడం, నీటి లభ్యతను సమర్థవంతంగా వినియోగించుకోవడం పై రైతులకు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అవగాహన కలిగించాలని కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. బుధవారం రాయగిరి క్లస్టర్ ముత్తిరెడ్డిగూడెం రైతు వేదికలో 'క్యాచ్ ద రైన్ వాన నీటిని ఒడిసి పట్టడంలో భాగంగా నేషనల్ వాటర్ మిషన్, వాలంతరి సంయుక్తంగా నిర్వహిస్తున్న నీటి యాజమాన్యం, సంరక్షణపై వ్యవసాయ విస్తరణ అధికారులకు నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేల, నీటి సంరక్షణ - యాజమాన్యం పై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూసారాన్ని పరిరక్షించడం, నీటి సంరక్షణ చాలా ముఖ్యమని, నేల సంరక్షణ చేయడం, ఫార్మ్ పాండ్స్ నిర్మించుకోవడం, మల్చింగ్‌లో నేలను కప్పి ఉంచడం వంటి చర్యలు సేద్యానికి బాగా ఉపయోగపడతాయన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ మాట్లాడుతూ సేద్యంలో నీటి పొదుపుపై రైతులకు అవగాహన కలిగించడం, పలు పంటల్లో బిందు, తుంపరుల సేద్యం చేపట్టడం వంటి అన్ని అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలంతరి డైరెక్టరు డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ, నేల నీటి యాజమాన్యంలో వాలంతరి పలు పరిశోధనా ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, నేల కోతకు గురి కాకుండా ఆపడం, పారే నీటికి అడ్డు కట్ట వేయడం వంటి చర్యలతో సుస్థిర వ్యవసాయం సాధ్యమన్నారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం, చిరు ధాన్యాల ప్రాముఖ్యత, వివిధ ఇంటర్వెన్షన్స్ స్పిట్ పద్ధతి ద్వారా ఎరువుల వాడకం, ఒక్కొక్క క్లస్టర్ ఎఇఒ కు వంద ఎకరాలు, పీఎస్‌బీ వాడకం క్లస్టర్‌కు వంద ఎకరాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.యలమందారెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి లు దేవ్ సింగ్, వెంకటేశ్వరరావు, పద్మావతి, వాలంతరి అసిస్టెంట్ డైరెక్టరు సునీత, భువనగిరి మండల వ్యవసాయ అధికారి పావని, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వృత్తి శిక్షణతో మహిళలు స్వయంఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి,మున్సిపల్‌చైర్మెన్ తిరునగర్ భార్గవ్ కోరారు.బుధవారం పట్టణంలోని 43వ వార్డు సీతారాంపురంలో తెలంగాణ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణాకేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.మహిళలు ఇంటికి పరిమితం కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కోవాలన్నారు. ముస్లిం మహిళలు స్వయంఉపాధి పొందే విధంగా శిక్షణ తీసుకోవాలన్నారు.ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయంఉపాధి పొందాలన్నారు. ముస్లిముల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ముస్లిములను ఆదుకుంటుందన్నారు.తెలిపారు.మండలంలో ఏడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి శ్మశానవాటిక కోసం కేటాయించామని చెప్పారు.త్వరలోనే షాదీఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్పొరేషన్ కింద మంజూరైన రుణాలు పేద ముస్లిములకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం అతిథులను శాలువా, పూలదండలతో సత్కరించారు. సొసైటీ అధ్యక్షులు అహ్మద్ చావూస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంఎ సలీం, ఇలియాజ్, ఉదయభాస్కర్, ముస్లిం మతపెద్దలు మగ్దుమ్‌మౌలానా, మౌలానా వలీయుల్లా, ముఫ్తిఇమ్రాన్, మీనా కాలేజీ చైర్మెన్ మహ్మద్, మజీదే అరఫత్ అధ్యక్షులు హఫీజ్‌ఉద్దీన్‌పాషా, హఫీజ్‌జావీద్, అష్రాఫ్, అతవల్‌రహమాన్, బీఆర్ఎస్ ఎండి ఖాదర్, అమృత సత్యం, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు మమేకమై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.బుధవారం పట్టణంలోని పెరికహాస్టల్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా మన పట్టణపరిధిలో కూడా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ లోకాన్ని చూడడానికి, అర్థం చేసుకోవడానికి అత్యంత ప్రధానం దృష్టి అని, అంధత్వం నివారించడానికే కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి మధుసూదన్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మేనేజరు రమేశ్, వైద్యాధికారి విజయ్, కౌన్సిలర్లు పెండెంవెంకటేశ్వర్లు, గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు, కందుల కోటేశ్వర రావు, సామినేనినరేష్, ధరావత్ కైలాసస్వామినాయక్, తీపిరిశెట్టిసుశీలరాజు, షేక్ మదార్‌సాహెబ్, కట్టెబోయినశ్రీను, మహ్మద్‌ఖాజా, ఆర్ఓ విజయేందర్‌రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ హేమెందర్ గౌడ్ కోరారు. బుధవారం కంటి వెలుగు అవగాహనా సదస్సును మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్‌కాటంరాజు ,కమిషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి ,కౌన్సిలర్ ఆవుల మమత సాయి యాదవ్ , కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,హెల్త్ డిపార్ట్మెంట్ ఆర్తో డాక్టర్ వంశీ ,పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు ,మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

గృహ నిత్యావసరాల వినియోగం- ఖర్చుల తీరుపై సర్వే

నవతెలంగాణ-చివ్వెంల



జాతీయ గణాంక, పథకాల అమలు జాతీయ గణాంక శాఖ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ వారు గృహ నిత్యావసరాల వినియోగం, ఖర్చుల తీరుపై మండలపరిధిలోని పాండ్యనాయక్‌తండా, సంగోనితండాలోని కుటుంబాలలో సర్వే నిర్వహించారు. గృహస్తుల నుండి వారి విద్యార్హతలు, ఖర్చులు, జీవనవిధానం శైలి, వసతి మొదలైన సమాచారం సేకరించారు.గణాంక శాఖ అధికారులు కొమ్మెర సతీష్, ఎన్యుమరేటర్ మల్లికార్జున్‌రెడ్డి సర్వే నిర్వహించారు.దేశ సుస్థిర అభివృద్ధిలో భాగంగా నిర్వహించే ఈ సర్వేలకు సహకరించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భిక్షంనాయక్, ఉపసర్పంచ్ లాలు, స్థానిక అంగన్వాడీ టీచరు కృష్ణకుమారి పాల్గొన్నారు.

శానిటరీ న్యాప్కిన్ వెడ్డింగ్ మిషన్ ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మహిళా శిక్షణాకేంద్రంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాప్కిన్ వెడ్డింగ్‌మిషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు వివిధరంగాలలో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ గాయత్రి భాస్కర్, సౌజన్య పబ్లిక్ హెల్త్ అధికారి స్వాతిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజిత, శిక్షకులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమానికి వైఎస్ఆర్ పార్టీ కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పాటు పడుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలన్ని కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ అమలు చేయాలని కోరారు. పేద వాడింటికి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడాలన్నారు. పేదల కోసమే తమ పార్టీ అధినేత్రి నాయకురాలు షర్మిలమ్మ పాదయాత్ర చేసిందని, రాష్ట్రంలో పేదలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె తెలుసుకోగలిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందేలా వైఎస్ఆర్ పార్టీ కృషి చేస్తుందన్నారు.రైతులకు ఉచితంగా ఎరువులను సరఫరా చేయాలన్నారు. అర్హులైన పేదల oదరికీ కూడా పింఛన్లు, డబుల్‌బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యావాలంటీర్లకు వేతనాలు అందజేత

నవతెలంగాణ-నాగారం

సావిత్రమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నియమించిన విద్యా వాలంటీర్లకు 3 నెలలు వేతనాలను మండలంలోని డీ.కొత్తపల్లి గ్రామంలో స్వీపర్‌కు రెండు నెలల వేతనాన్ని బుధవారం వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల రవేంష్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తల్లి సావిత్రమ్మ పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ప్రాథమిక పాఠశాలలో టీచర్ల కొరత ఉండడంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యావాలంటీర్లను నియమించామన్నారు.వారికి వేతనాలు కూడా స్వతహాగా అందజేయడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వర్రెల్లి మల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటమల్లు వీరేష్, విద్యావాలంటీర్ రవీణ తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడుజిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలో నిర్వహించిన మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లిరవి ముఖ్యఅతిథిగా బుధవారం వాహజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుల వీరబాబు ఆధ్వర్యంలో కర్లపూడి ఉపేందర్‌ను మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తాళ్లపల్లి రవి, కందుల వీరబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

ఈ నెల 13,14వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దస్తగిరి, శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో రాష్ట్ర మహాసభలకు విజయవంతం కోసం వారు పోస్టర్‌ను ఆవిష్కరించి మాటా్లాడారు.మహాసభలకు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గురుస్వామి, సీనియర్ నాయకులు హేమ లత, ఎస్‌కె జానిమియా,ఏడుకొండలు,నరిసింహారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి, హమీదాభేగం, వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పట్టణ కేంద్రంలో బుధవారం నవతెలంగాణ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్యాంకు చైర్మెన్ మండడి వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ధనంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు శారీరక దృఢత్వాన్ని పెంచేందుకు డీవైఎఫ్ఐ చేస్తున్న కృషి అభినందించదగ్గదన్నారు. ఇలాంటి ఆటల పోటీలు ప్రతి సంవత్సరం జరుపుతూ యువతకు ఉత్సాహాన్ని కలిగిస్తూ క్రీడలలో యువత పాత్ర కీలకంగా ఉండాలన్నారు. నవతెలంగాణ ఇన్‌చార్జి ఎస్‌కె.షరీఫ్, కొలుపుల వివేకానంద,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం





వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గ్రామీణ స్థాయి క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేక గ్రామీణ స్థాయిలోనే వారి ప్రతిభ ఆగిపోవాల్సిన వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించకుండా గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించకుండా క్రీడలపై చిన్న చూపు చూస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సోమ రాజిరెడ్డి, నువ్వుల సుధాకర్, దయ్యాల మల్లేష్, పి.నర్సింహ, పి జహంగీర్, కొలుపుల నికిలేశ్వర్, అరే విజయ్, అజయ్ సింగ్, జిల్లా అతిలేటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్, ఎం.జోసెఫ్, కోటేశ్వరరావు, నరేష్,అజయ్, వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు సమ స్యలపై వివిధ శాఖల అధికారులు సమీక్ష నిర్వహి ంచారు.విద్యుత్, ఉపాధి హామీ, రేషన్ కార్డులు, మంచినీటి వసతి సమస్యలపై సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు శ్రీరామ్‌రెడ్డి ,చల్లబట్ల చైతన్యలు



సంభందిత అధికారులకు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జీపీడీపీ కార్యక్రమంపై సభ్యులకి వివరించారు.ఈ నెల 18నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య,ఎంపీడీఓ వేదిక, తహసీల్దార్ వెంకటేశం, ఆయ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నీరాను వేదామృతం అంటే తప్పేంటి?

నవతెలంగాణ-మర్రిగూడ

తాటి, ఈత చెట్ల నుండి వచ్చే స్వచ్ఛమైన ప్రకృతి సిద్ధమైన నీరాను వేదామృతం అంటే తప్పేంటని, అలా అంటే తప్పు పట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గౌడ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ చెరుకులింగంగౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వేదామృతం అంటే బ్రాహ్మణులు జీర్ణించుకోలేక పోవడం చింతించదగ్గ విషయమని పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 244 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Bura Sudhakar, S/o. Gopaiah, Age about 42 years, Occ: Business, R/o. H.No. 1-7-179/G1, Church Compound, Suryapet Town & District.
2. Manchala Gopi Krishna, S/o. Narsaiah, Age about 44 years, Occ: Jr. Asst, R/o. H.No. 1-1-192/A, Opp: Govt. College, Suryapet Town & District.
3. Chettipally Anil Kumar, S/o. Venkateshwarlu, Age about 41 years, Occ: Business, R/o. H.No. 1-7-177/E6/1, Church Compound, Hubat Nagar, Suryapet Town & District.
...Defendants/Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPS12F Ticket No.25 Which was sanctioned bearing Vide PSC No.306/2018 dated on 22-11-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 15,967-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 204 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet-2 Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant,
AND
1. Bairaboina Venkateswarlu, S/o. Mallaiah, Age above 51 years, Occ: Business, R/o.H.No. 2-56, Main Road, Thirumalagiri Village & Mandal, Suryapet District.
2. Bhookya Setram, S/o. Narsimha, Age above 54 years, Occ: Teacher, R/o.H.No.6-42/1, Budhanagar street, Near Orange Super Market, peerzadi guda, Ghatkesar, Hyderabad.
3. Kodidala Anjaiah, S/o. Rama Mallaiah, Age above 55 years, Occ: Teacher, R/o.H.No.2-30, Kummarigadda, Thirumalagiri Village & Mandal, Suryapet District.
4. Gaddala Ramesh, S/o. Uppalaiah, Age above 51 years, Occ: Rtc Conductor-342155, R/o.H.No.12-95, Rajiv Nagar, Thorrur Village & Mandal, Warangal District.
5. Bairaboina Shobha Rani, W/o. Venkateswarlu, Age above 40 years, Occ: Business, R/o.H.No. 2-56, Main Road, Thirumalagiri Village & Mandal, Suryapet District.
6. Chinthakindi Murali, S/o. Somaiah, Age above 44 years, Occ: Business, R/o.H.No. 1-42, Main Road, Thirumalagiri Village & Mandal, Suryapet District.
...Opponents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSUT01P Ticket No.09 Which was sanctioned bearing Vide PSC No. 145/2017 dated on 28-03-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 4,24,957.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 243 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Manchukonda Gopinath, S/o. Krishna, Age about 34 years, Occ: Business, R/o. H.No. 2-6-227, Rapolugudi Bazar, Suryapet Town & District.
2. Bandaru Venkatesh, S/o. Sathaiah, Age about 34 years, Occ: Business, R/o. H.No. 2-1-66/A20/1, Mamillagadda, Near Reddy Hostel, Suryapet Town & District.
3. Mohammad Shamshoddin, S/o. Sharfoddin, Age about 40 years, Occ: Business, R/o. H.No. 1-4-246/2, Ramlingeshwara Theater, Suryapet Town & District.
...Defendants/Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT18F Ticket No.46 Which was sanctioned bearing Vide PSC No. 479/2017 dated on 27-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 49,055-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 208 Of 2022
Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Bhongir Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...DISPUTANT
AND
1. Dontha Naresh, S/o.Venkatesh, Age above 35years, Occ: Business, R/o.H.No. 2-3-906/907, Road No.5, Shiva Function Hall, Bank Colony, Nagole, Hyderabad.
2. Gujja Bharath, S/o. Rajalingam, Age above 36years, Occ: Business, R/o.H.No. 4-142/E, Prashanth Nagar, Yadagirigutta Town, Yadadri Bhongir District.
3. Mallareddy Prabhakar Reddy, S/o. Chandra Reddy, Age above 53years, Occ: Business, R/o.H.No.17-1-382/PP/22, New Pavanpuri Colony, Saidabad, Hyderabad.
4. Karnati Bhanu Prasad, S/o. Hanumanth Rao, Age above 34years, Occ:Kalai Helper(SCR), R/o.H.No.8-9, Canara Nagar, Near Dvr School, Ghatkesar, Medipally,Medchal, R.R Dist.
5. Dontha Ramu, S/o. Yadagiri, Age above 54years, Occ: Business, R/o.H.No.2-2-178, Azad Road, Bhongir Town, Yadadri bhongir District.
6. Dontha Bala Raju, S/o. Yadagiri, Age above 54years, Occ: Business, R/o.H.No.2-2-178, Azad Road, Bhongir Town, Yadadri bhongir District.
...Defendants/Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TBGT01R Ticket No.33 Which was sanctioned bearing prior sanction order No.367/2017 on 27-12-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 74,487 -00 .
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 245 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant/Petitioner,
AND
1. Ellineni Radha Krishna, S/o. Hanumatha Rao, Age about 42 years, Occ: Business, R/o. C/o. SRK Academy, 60 Feet Road, Suryapet Town & District.
2. Yata Sathyanarayana, S/o. Ramulu, Age about 43 years, Occ: Business, R/o. H.No. 1-1-256, Annadurai Nagar, Suryapet Town & District.
3. Gopagani Uma Devi, D/o. Uttaraiah, Age about 46 years, Occ: Business, R/o. H.No. 2-6-65, Krishna Takis Bazar, Suryapet Town & District.
...Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT07F Ticket No.36 Which was sanctioned bearing Vide PSC No. 142/2017 dated on 25-03-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 15,771-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 246 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant/Petitioner,
AND
1. Mekala Santhosh Kumar, S/o. Venkanna, Age about 30 years, Occ: Business, R/o. H.No. 1-1-45/1, Thallagadda, Suryapet Town & District.
2. Makka Kondaiah, S/o. Venkaiah, Age about 41 years, Occ: Head Constable-106, R/o. Main Road, Siripuram Village, Nadigudem Mandal, Suryapet District.
3. Pareddy Srinu, S/o. Venkateshwarlu, Age about 40 years, Occ: Police Constable-1231, R/o. H.No. 3-7-81-13-1-1, Rajiv Nagar,Suryapet Town & District.
4. Eerla Shiva Prasad, S/o. Bhadraiah, Age about 35 years, Occ: Police Constable-130, R/o. H.No. 4-33, Komatiikunta , Kuda Kuda Village, Chivemla Mandal, Suryapet District.
...Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT12F Ticket No.05 Which was sanctioned bearing Vide PSC No. 266/2017 dated on 29-06-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 25,465-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 247 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Chedurupalli Praveen, S/o. Mallaiah, Age about 27 years, Occ: Pvt. Employee, R/o. H.No. 7-54/1, Silarmiyagudem Village, Thipparthi Mandal, Nalgonda District.
2. Karmanchi Shivakumar, S/o. Nagaraju, Age about 29 years, Occ: Attender, R/o. H.No. 2-2-42, Ashok Nagar, Jaammasjid, Nalgonda Town & District.
3. Indrakanti Papaiah, S/o. Ramulu, Age about 42 years, Occ: TSRTC Driver-220062, R/o. H.No. 7-27, Ambedkar Nagar, Kattangoor Village & Mondal, Nalgonda District.
4. Padidala Venkatesh, S/o. Purushotham, Age about 27 years, Occ: Business, R/o. H.No.4-7/13, Bebigudem Village, Chivvemla Mandal, Suryapet District.
...Defendants/Opponents/Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT20F Ticket No.40 Which was sanctioned bearing Vide PSC No. 65/2018 dated on 29-03-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 86,371-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 248 OF 2022
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District.
...Disputant/Petitioner,
AND
1. Martha Murali, S/o. Venkanna, Age about 29 years, Occ: Business Executive, R/o. H.No. 1-2-66/A20/18/6, Mamillagadda, Suryapet Town & District.
2. Gadugu Shiva Ram Reddy, S/o. Malla Reddy, Age about 31 years, Occ: Jr Asst, R/o. H.No. 2-1-72/3/3/31, Kasturi Bazar, Suryapet Town & District.
3. Manchukonda Gopinath, S/o. Krishna, Age about 35 years, Occ: Business, R/o. H.No. 2-6-227, Rapolugudi Bazar, Suryapet Town & District.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 185 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri. M.Narsimha Raju, S/o. Pichaiah, Aged about 39 years, R/o. Nalgonda town and District. ...Disputant/Petitioner,

AND

1. Arpula Vasanthu, S/o. Kistaiah, Age about 50 years, Occ: Head Constable-1909,R/o. Plot No. 670, Near I.M.S Scool, Kanakadurga Colony, Nalgonda Town & District.
2. Suraram Anjaneyulu, S/o. Biksham, Age about 35 years, Occ: Police Constable-3831, R/o. H.No. 5-138/C, S.C Colony, Perka Kondaram Village, Shaligowaram Mandal, Nalgonda District.
3. Mohammad Khaleem, S/o. Saleem, Age about 35 years, Occ: Police Constable-3838, R/o. H.No. 22-19/1, Baba Saheb Gudem, Nakrekal Town, Nalgonda District.

...Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FSPT33F Ticket No.03. Which was sanctioned bearing Vide PSC No.270/2016 dated on 14-09-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 25,983-00 . You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT, AT NALGONDA.
FILE No. A.A/CF/No. 184 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri. M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Shaik Meera, S/o. Khasim Saheb, Age about 48 years, Occ: Police Constable-2107, R/o. H.No. 3-51, Mamillagudem Village, Mothey mandal, Suryapet District.
2. Mandula Venkataiah, S/o. Ushaiah, Age about 49 years, Occ: Police Constable-2210, R/o. H.No. 1-1-119/1/8/2, Thallagadda, Suryapet Town & District.
3. Shaik Sondhu Pasha, S/o. Kodhan Saheb, Age about 34 years, Occ: Police Constable-3144, R/o. H.No.1-8-45/5/1, Church Compound, Suryapet Town & District.
4. Damalla Upender, S/o. Mallaiah, Age about 28 years, Occ: Police Constable-3944, R/o. H.No. 3-49, Mamillagudem Village, Mothey Mandal, Suryapet District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FSPT23J Ticket No.21. Which was sanctioned bearing Vide PSC No.269/2016 dated on 14-09-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 8,515-00 . You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT,AT NALGONDA.
FILE No. A.A/CF/No. 183 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri. M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda town and District. ...Disputant/Petitioner,

AND

1. Dachepally Raghu Kumar, S/o. Kistaiah, Age about 48 years, Occ: Business, R/o. H.No.1-1-188/A4, J.J Nagar, Suryapet Town & District.
2. Ambatikarri Venkateswarlu, S/o. Narsimha, Age about 55 years, Occ: Attender, R/o. H.No. 3-1-63/1, M.R.O Officer Road, Suryapet Town & District.
3. Kompelly Mallaiah, S/o. Ramulu, Age about 49 years, Occ: Lic Agent,R/o. H.No. 1-139, Mukkududevipally, Athmakur (S), Isthalapuram, Suryapet District.

...Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FSPT33F Ticket No. 38. Which was sanctioned bearing Vide PSC No.270/2016 dated on 14-09-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 19,650-00 . You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA

క్రీడలతో స్నేహభావం పెంపొందింపు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

క్రీడలతో స్నేహభావం పెంపొందింతుందని ఏపూర్ గ్రామసర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్ అన్నారు.బుధవారం నుంచి 13వ తేదీ వరకు ఉమ్మడి నల్లగొండ ఖమ్మం జిల్లాలస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు.మన తెలంగాణలో ఆనాటి నుంచి ప్రాచుర్యం చెందిన క్రీడలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ ఆటలను ఆడుతూ మానసికోల్లాసంతో ఉండాలని ఇంకా ఇలాంటి క్రీడలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఆటల దగ్గర అందరూ క్రీడాకారులు స్నేహబంధంతో మెలగాలని సూచించారు.ఈ పోటీలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవిరె పద్మఅప్పయ్య, వార్డ్ సభ్యులు, గ్రామపెద్దలు, నిర్వాహకులు పోకబత్తిని నవీన్, సానబోయినఉపేందర్,వీరబోయిన మహేష్, సానబోయిన సంతోష్, బోర సంతోష్, కుంభం మహేష్, సైదులు మురళి, మల్లికార్జున్,లక్ష్మణ్, వెంకటేష్ , సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్-2023 క్యాలెండర్ల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నూతన క్యాలెండర్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం, కేజీబీవీ తిరుమలగిరి, జెడ్పీహెచ్ఎస్ తొండ పాఠశాలలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చల్లగుండ సోమన్న మాట్లాడుతూ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రమోషన్లతో కూడిన బదిలీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీఎల్ఎన్‌చార్యులు, సీనియర్ యూటీఎఫ్ నాయకులు బాలరాజు, జానయ్య, సంజీవకుమార్, సోమసుందర్, హేమలత, సౌజన్య, మధు, స్వామి, వీఎల్ఎన్ చార్యులు, లింగయ్య, తిరుమలగిరి కేజీబీవీ ఎస్ఓ,జెడ్పీహెచ్ఎస్ తొండ హెచ్ఎం బి.వెంకట్, రహీం, సైదులు పాల్గొన్నారు.

'న్యూకిడ్స్'లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని న్యూ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొందరు విద్యార్థులు రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, కరస్పాండెంట్ నరసింహ, ఉపాధ్యాయులు రజియా, మంగాదేవి, ఉష, హుస్సేన్ బి, నాగమణి, వసంత, మల్లికా, పుష్పలత, ఈదయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా వాసుదేవుల వెంకటనర్సయ్య కోరారు.బుధవారం ఆ సంఘం భవనంలో నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసరావు,నియోజకవర్గ కన్వీనర్ పందిరి వేణు, పట్టణగౌరవ అధ్యక్షులు పుప్పాలసత్యం, పట్టణ అధ్యక్షులు కంచిసత్యనారాయణ,పట్టణ ప్రధానకార్యదర్శి కొండేటి శేఖర్, గుడిపాటి సైదులుబాబు, కౌన్సిలర్ గంధంరామకృష్ణ, కంచర్ల పాండు,ముత్యాలలక్ష్మీనారాయణ, పందిరి సత్యనారాయణ,బచ్చలకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

సమాజంలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అనుముల ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి అన్నారు.బుధవారం నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని శ్రీ వేమూరి అభిరామేశ్వర ఆదర్శ ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పఢావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శేషు ఉపాధ్యాయులు రవికుమార్,రవీంద్ర కుమార్ ,నాగ పద్మ,థావూర్య,రమణ, స్పందన, కోటీశ్వరి, జంగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌసియా బేగం, వెంకాయమ్మ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగారక్తదాన శిబిరం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నాగార్జునసాగర్ సర్కిల్ పోలీసు వారి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:00 గంటలకు నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ కమలానెహ్రూ దవాఖానలో నిర్వహించనున్న సీఐ నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువత పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2004 -05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను బుధవారం మండల కేంద్రము లో నిర్వహించారు. గత 18 ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడంతో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు అలనాడు విద్య బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారు చంద్రశేఖర్, మహేష్ ,మెరుగు శ్రవణ్ ,శంకర్ రాంబాబు ,మహేశ్వరి, శోభ రాణి ,తదితరులు పాల్గొన్నారు .



డైలీవేజ్,అవుట్‌సోర్సింగ్ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ

గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్లకు రెండుసంవత్సాలుగా పెండిరగ్ లోవున్న జీతాలు ఇప్పించాలని భద్రాచలంలో శాంతియుతంగా దర్నా చేస్తున్న డ్కెలివేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్లను, సిఐటియు నాయకులను ముఖ్యమంత్రి వస్తున్నారు అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అన్యాంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ చేసిన నాయకులను, కార్మికులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు పండగలోపు చెల్లించాలని కోరారు.చేసిన పనికి జీతం అడగటమే నేరమైంది. గిరిజన కార్మికుల ఆకలి బాదలు తీర్చండి అని అడితే అరెస్టులు చేయటం ప్రభుత్వ గిరిజన వ్యతిరేక,కార్మిక వ్యతిరేక చర్యకు నిదర్శనం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు,కె.బ్రహ్మచారి,హాస్టల్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ , పట్టణ నాయకులు నాగరాజు సహా 20మంది ఔట్ సోర్సింగ్, డ్కెలివేజ్ వర్కర్లను అక్రమంగా అరెస్టుచేసి దుమ్ముగూడెం భద్రాచలం పోలీసు స్టేషన్లకు తరలించారని తెలిపారు.ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 23నెలలు,డ్కెలివేజ్ వర్కర్లకు 8నెలల వేతనాలు చెల్లించాలని ఇప్పటికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి,గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కి అనేక సార్లు వినతి పత్రం అందజేసిన స్పందించక పోవటం వలనే సమ్మె చేస్తున్నారని అన్నారు. ఎంఎల్ఎలకు సమస్యను చెప్పినా ఏమాత్రం స్పందన లేదు.ఆందోళనలు. పోరాటాలను అవమానంగా కనిపించే రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కార్మికులు 22 నెలలకు వేతనాలు లేక వారి కుటుంబాలు పస్తులు వుంటుంటే అవమానంగా అనిపించటంలేదా? ఈ అక్రమ అరెస్టులను అందరు ఖండిరచాలని, కార్మికులు చేస్తున్న పోరాటాని అండగా వుండాలని కార్మిక ఉద్యోగులకు పిలుపునిచ్చారు.



వ్యాసరచన పోటీల్లో ఎంజీయూ రెండో బహుమతి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జీ-20 సమాఖ్యకు ఈ ఏడాది భారతదేశం నాయకత్వం వహించనున్నందున, విద్యార్థులకు అవగాహన కల్పనలో భాగంగా చర్చల ద్వారా ఉచ్చుకథను రేకెత్తించే కార్యక్రమంలో భాగంగా మూడు దశల్లో రాజభవన్ వేదికగా జరిగిన వ్యాసరచన పోటీలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థులు రెండవ బహుమతి అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుండి పది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు పోటీలలో పాల్గొనగా ప్రభుత్వ బిఈడి కళాశాల విద్యార్థిని అయేషా తబస్సుమ్, ఆంగ్ల విభాగంలో రాష్ట్ర స్థాయి రెండవ బహుమతి సాధించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో వకృత్వం పోటీలో హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కన్సోలేషన్ బహుమతి సాధించారు. కార్యక్రమ ముగింపు సమావేశంలో రాజ్ భవన్ వేదికగా గవర్నర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లు అందజేశారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడం పట్ల ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్టర్ తుమ్మ కృష్ణారావు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజియూ స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మల్ల మధు, విగ్నేష్, ఆయేషా, అదిబా, జానీ పాషా, లోకేష్, పల్లవి, స్పందన రేఖ, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో దేశానికే తెలంగాణ రాష్ట్రం రోల్డ్ మోడల్

నవతెలంగాణ-నల్గొండ

సీఎంకేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఒక రోల్డ్ మోడల్ గా ఉంచిన ఘనత కేసిఆర్‌కి దక్కిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మెన్ మోతే పిచ్చిరెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం లోని ఆ శాఖ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల రైతంగం అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పాడి పరిశ్రమకు కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రజలు పాలు త్రాగడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సంకరజాతి పశువుల అభివృద్ధికి ఉచిత పశు గర్భధారణ కార్యక్రమం ఆగస్టు 27 నుండి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పాడి రైతులను ప్రోత్సహించిందని అన్నారు.ష్ట్రంలోనే నల్లగొండ ఉమ్మడి జిల్లా పాడి పరిశ్రమ, పశుగణ అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. సంస్థలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన గోపాలమిత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా మొదటి స్థానంలో ఉండడానికి కార్యాల సిబ్బంది గోపాల మిత్రులు కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లా రైతులకు, ప్రజలకు, టిఆర్ఎస్ నాయకత్వానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-నాంపల్లి

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి అన్నారు.మండలంలోని పసునూర్ గ్రామానికి చెందిన కుడికిల్ల పార్వతమ్మకు మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వచ్చిన రూ.48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం జెడ్పీటీసీ లబ్దిదారునికి అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండలకో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె అబ్బాస్, గ్రామశాఖ అధ్యక్షులు జింకలనరేష్, ఏఐవీఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు రాగిఫణి ధనుంజయ్యచారి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, ఉపసర్పంచ్ గుండ్లయాదయ్య, వార్డు సభ్యులు సరోజాసైదిరెడ్డి, సైదులు, యూత్‌సభ్యులు వీరమళ్ళశేఖర్, గండికోటరాజు, కుడికిల్ల రాజు, షేక్ అన్వర్, ఆందోజుశివ, ఆకారంశివ, మహేష్ కుడికిల్ల, రామస్వామి, నగేష్, దండిగ సాయి, కార్తీక్, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

. చిట్యాల పట్టణంలో గల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సీఆర్‌పీ రాష్ట్ర కాల మానీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల శాఖా అధ్యక్షులు బాదం భిక్షపతి ,సమగ్ర శిక్షా జాక్ గౌరవఅధ్యక్షులు బోయ శ్రీనివాసులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిపాటి జాన్ కిషోర్, పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్ 2 పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కోసం అభ్యర్థులు studycircle.cgg.gov.in/tsbcw, tsbcstudycircle.cgg.gov.in నందు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 23 నుండి తరగతుల ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు బిసి స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 ను సంప్రదించాలని తెలిపారు.

కార్మికుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలోని డీఈసీ కంపెనీలో కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. డిఈసి కంపెనీలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, రామంచి ఉత్తర దినాజ్ పూర్ గ్రామానికి చెందిన సుకోబెర్మన్ గత కొంతకాలంగా కార్మికునిగా పనిచేస్తున్నాడు ఆ క్రమంలో రోజువారీగా పని ముగించుకుని తమ నివాస గుడిసెల వద్దకు వెళ్ళుచుండగా ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ ఒక ప్రకటనలో తెలిపారు

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చండూర్

జనవరి నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని బీఎన్ఆర్ సార్థా కన్వెన్షన్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డ లో జిల్లా కార్యదర్శి సిహెచ్ రామలింగయ్య పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ మహాసభలలో పాఠశాల విద్యాశాఖ సంబంధించిన అనేక తీర్మానాలు ,చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కే కే శైలజ టీచర్ రానున్నట్టు తెలిపారు.. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ గారు ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. ఈ మహాసభలకు హైదరాబాద్ ప్రాంతంలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా హాజరవుతున్నారు. కావున ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అనారోగ్యం కారణంతో మృతిచెందగా బుధవారం వారి పార్థివ దేహానికి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి బ్రాహ్మణవెల్లంల ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య నార్కట్ పల్లి ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

వివేకానంద యూత్ అధ్యక్షుడుగా భరత్ గౌడ్

నవ తెలంగాణ -బొమ్మలరామారం

స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడుగా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామానికి చెందిన ఉడుతల భరత్ గౌడ్ ను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షునిగా అయినబోయిన ఉపేందర్ యాదవ్ నియమించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద యూత్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, బాలకృష్ణ ,రమేష్ గౌడ్ యాదవ్, మాజీ యూత్ అధ్యక్షులు శశి కుమార్ గుప్తా, మధు వర్మ తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు. చేయాలని వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 155 వ రోజుకు చేరింది ఈ దీక్షకి నాయకులు మాయకోటిరాజు, బోనాలసిద్ధిరాజ్, గుర్రంసిద్ధిరములు, ఎలగందులశ్రీనివాస్, అడెపుబాస్కర్, బొద్దులవెంకటేశం, చెన్ననర్సింగరావు, బల్లవేంకటేశం, చల్లురుచిన్నపోచయ్య కలకుంట్లకొమురయ్య మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ , లెల్లపాటినర్సిరెడ్డి అఖిలపక్షనాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజాన్ని రక్షించడమే బీవీఫ్ లక్ష్యం

నవతెలంగాణ-పెద్దవూర

బహుజన సమాజాన్ని రక్షించడమే బీవీఎఫ్ లక్ష్యమని రాష్ట్ర కోకన్వీనర్ సభావట్ బాబు నాయక్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో నాగార్జనసాగర్ నియోజకవర్గ బహుజన వాలంటీర్ ఫోర్స్ నూతన కమిటీలను నియమించి మాట్లాడారు.రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ బీవీఎఫ్ కమిటీలు వేస్తున్నామని తెలిపారు.ఇప్పటికి తెలంగాణలో సగానికి పైగా జిల్లాల్లో బీవీఎఫ్‌నిర్మాణం చేశామన్నారు.దాంట్లో భాగంగా నాగార్జనసాగర్ అసెంబ్లీ కమిటీ వేశామన్నారు.బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమళ్ళ వెంకటేష్ సమక్షంలో నాగార్జనసాగర్ నియోజకవర్గ కన్వీనర్లుగా నిరసనమెట్ల మహేష్ , రమావత్ మధునాయక్ మండల కన్వీనర్‌గా తుడుం మహేందర్, నగేష్ త్రిపురారం మండల కన్వీనర్‌గా దనావత్ అశోక్‌నాయక్‌ను నియమించామన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాగార్జనసాగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బత్తులప్రసాద్, ఆయా మండలాలఅధ్యక్షులు కొమ్మురమేష్, జిల్లా మధు, కలకొండ కుక్కమూడిముత్యాలు, ఉపాధ్యక్షులు అదిమల్లసత్యం, లింగాలప్రభాకర్, మేదరిశేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

13న యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 13న అఖిలభారత యాదవ సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తామని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సర్నాల వెంకన్న యాదవ్, యాదవసంఘం పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్, యువజన సంఘం గౌరవాధ్యక్షులు జంగా లక్ష్మణ్‌యాదవ్ లు బుధవారం తెలిపారు.పట్టణంలోని నాగార్జుననగర్ యాదవసంఘం భవనంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, గొర్రెల మేకల పెంపకం దారుల చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బట్టురమాదేవి వెంకట్‌యాదవ్‌లు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.డివిజన్‌వ్యాప్తంగా ఉన్న యాదవ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హాలియా

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సుమతి పురుషోత్తం అన్నారు.అనుముల మండలం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈనెల 18 తేదీన నుండి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామపంచాయతీలలో గ్రామసర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో గోళ్ళ లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ బోస్,ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ శ్యామల, ఏపీఎం కళావతి,సర్పంచులు,ఎంపీటీసీలు, మెడికల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ నెల 18 నుండి 27 వరకు నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని నందికొండలో నిర్వహిస్తామన్నారు.కార్యక్రమానికి సంబంధించి విధి విధానాలపై ఆర్పీలకు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ఆర్పీలు,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మిర్రిగూడ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18 నుండి ప్రారంభమైతుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన కంటివెలుగుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల ఉప ఎన్నికలు.. కలేనా..?

- 30 మంది వార్డు సభ్యులపై సస్పెన్షన్ వేటు
- ఖాళీగా ఉంటున్న ఎంపీటీసీ , ఉప సర్పంచ్ స్థానాలు
- ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు

నవతెలంగాణ -మునుగోడు

గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రతి ఐదేండ్లకోసారి సర్పంచ్, ఎంపీటీసీ , వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల నిబంధనలను పాటించని అభ్యర్థులను సస్పెండ్ చేయగా ఖాళీ అయిన ఆ అభ్యర్థుల స్థానంలో ఉప ఎన్నికలు జరగడం కలగానే మిగిలిపోతోంది. ఏ ఎన్నిక జరిగినా పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల నిబంధనాల ప్రకారం తమ ఆదాయ వివరాలను ఎన్నికల నామినేషన్ లో జతపరచాల్సి ఉంటుంది. ఎన్నికలు ముగిసిన అనంతరం ఖర్చు చేసిన వివరాలను ఎన్నికల అధికారులకు గడువులోపు అధికారులకు అందించాల్సి ఉంటుంది కానీ కొంతమంది పోటీ చేసిన అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు తెలియక కొందరైతే మరి కొంతమంది అభ్యర్థులు తెలిసిన ఏమవుతుందిలే అనే నిర్లక్ష్యం తో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు మునుగోడు మండలంలో 27 గ్రామపంచాయతీలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది వార్డు సభ్యుల పైన సస్పెండ్ వేటు వేసింది . ఈ నిబంధన గెలుపొందిన పదవులకే కాకుండా ఓటమిపాలైన అభ్యర్థులకు కూడా వర్తిస్తుంది. ఓడిపోయిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను చూయించకపోతే మూడు సంవత్సరాల పాటు మరో పదవికి పోటీ చేసేందుకు అనర్హుడు.

30 మంది వార్డు సభ్యులపై పడిన సస్పెండ్ వేటు..

మునుగోడు మండలంలో 27 గ్రామపంచాయతీలో గెలుపొందిన వివిధ గ్రామాల వార్డు సభ్యుల ఎన్నికలు ముగిసిన అనంతరం ఖర్చు చేసిన వివరాలను ఎన్నికల అధికారులకు గడువులోపు అందించకపోవడంతో 30 మంది వార్డు సభ్యులను సస్పెండ్ చేసినట్టు ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని చొల్లేడు గ్రామంలోని 1, 2,3,4,5,8 వార్డు నెంబర్లు న్యాయస్థానమును ఆశ్రయించగా ఇప్పటివరకు ఆ వార్డు సభ్యులను కొనసాగిస్తున్నట్టు కానీ .. సస్పెండ్ చేస్తున్నట్టు కోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వలేదు. మరో 26 మంది వార్డు సభ్యులు సస్పెండ్ కావడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానాలకు ఎన్నికలు జరిపేందుకు రెండుసార్లు ఎన్నికల ప్రణాళికను సిద్ధం చేశార.ు కానీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ఏళ్ల తరబడి నుండి ఆ ఖాళీ స్థానంకు ఎన్నికల జరగడం కలగానే మిగిలిపోతున్నాయి. గ్రామాలలో ఇంతకాలం ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల స్థానాలలో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయని ఎదురుచూస్తున్న ఆశావావులకు అందని ద్రాక్షలా మారింది .

ఖాళీగా ఉంటున్న ఉప సర్పంచ్ , ఎంపీటీసీ స్థానం

మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన రెండవ వార్డ్ మెంబర్ గా గెలుపొంది ఉపసర్పంచిగా ఎన్నికయ్యారు ఎన్నికల ఖర్చు చూపించకపోవడంతో వార్డుసభ్యున్ని నుండి తొలగించడంతో గత కొన్ని ఏండ్లుగా ఉప సర్పంచ్ స్థానం ఖాళీగా ఉంది. ఇప్పర్తి , చీకటి మామిడి గ్రామ ఉప సర్పంచ్ పై వార్డు సభ్యులు అవిశ్వాసం పెట్టడంతో అవిశ్వాసం నెగ్గింది కానీ ఇంతకాలం ఇప్పర్తి ఉప సర్పంచ్ గా కొనసాగిన పులకరం సైదులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఇచ్చే తీర్పు పై ఉపసర్పంచ్ గా కొనసాగుతారా .. లేక కొత్త ఉప సర్పంచ్ నియామకం జరుగుతుందా వేచి చూడాల్సిందే. ఖాళీగా ఉన్న వార్డుసభ్యుల ఎన్నికలు జరిగినట్లయితే మళ్లీ మూడు గ్రామాలకు ఉప సర్పంచ్లను ఎన్నుకునే అవకాశం ఏర్పడుతుంది . కొంపల్లి గ్రామ ఎంపీటీసీ మోగుదాల సాలయ్య అనారోగ్య కారణంగా మృతి మృతి చెందగా ఆ ఎంపీటీసీ , వార్డు సభ్యుల స్థానానికి ఉప ఎన్నికలు



నిర్వహించకుండానే సాధారణ ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

పంచాయతీలలో ప్రాతినిధ్యం లేని వార్డులు..	
చొల్లేడు 1,2,3,4,5,7,8,10 వార్డులు	కిష్టాపురం 10 వార్డు
చల్మెడ 2 వార్డు	మునుగోడు 13 వార్డు
గుండ్లోరి గూడెం 3,6 వార్డులు	పలివెల 2,4,5 వార్డులు
జమస్తాన్ పెల్లి 2,5 వార్డులు	రత్తిపల్లి 4,8 వార్డులు
కచలాపురం 5 వార్డు	సింగారం 1,8 వార్డులు
కల్వలపల్లి 2 వార్డు	సోలిపురం 1,5 వార్డులు
కల్వకుంట్ల 4,5 వార్డులు	వెల్మకన్నె 9 వార్డు
	ఎల్గాలగూడెం 1వార్డు

ఆరు నెలల సమయం ఉన్న ఎన్నికలు జరపవచ్చు..

జానయ్య ఎంపీడీవో మునుగోడు

గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న స్థానాల గురించి ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపించాం. ఇప్పటికే గ్రామపంచాయతీలో ఎన్నికల జాబితాను పలుమార్లు తయారు చేశాం . ఆరు నెలల సమయం ఉన్నా ఎన్నికలు జర పొచ్చు . ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఆదేశాలకనుగుణంగా ఎన్నికల నిర్వహణపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది .

తక్షణమే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలి

గంగన్న బోయిన శ్రీశైలం యాదవ్ చల్మేడ గ్రామం



గత కొన్ని సంవత్సరాలుగా మా గ్రామంలోని రెండో వార్డ్ నెంబర్ గా గెలుపొంది ఉపసర్పంచ్ గా ఎన్నికై న వార్డు సభ్యులు ఎన్నికల అధికారులకు ఎన్నికల ఖర్చు వివరాలను గడువులోపు అధికారులకు అందించలేదని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో వార్డు సభ్యులు , ఉప సర్పంచ్ స్థానం ఖాళీగా ఉంది . సర్పంచ్ , ఉప సర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ పెట్టడంతో గ్రామ అభివృద్ధిలో రెండవ స్థానం ఖాళీగా ఉండడంతో గ్రామ అభివృద్ధి కుంటూ పడే ప్రమాదం ఉంది .ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీ అయిన వార్డు సభ్యుని ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉపసర్పంచ్ స్థానాన్ని భర్తీ చేయాలి.

హామీల అమలులో విఫలం

నవతెలంగాణ -అడ్డగుడూర్

అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ జిల్లా నాయకులు మారిశెట్టి మల్లేష్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణను ప్రకటించడంలో కాంగ్రెస్ పాత్ర కీలకమైందని, కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకొచ్చిన పరిశ్రమలే ఇప్పుడు తెలంగాణకు రాబడిని తీసుకొస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ, 108, రైతు రుణమాఫీ, రూపాయికి కిలో బియ్యం వంటి అనేక ప్రజా అవసరాల పథకాలను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కుల, మతాలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందించిందని, కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఊసే లేదని, ఎన్నికల హామీ మేరకు రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు.

బస్ లో పోగొట్టుకున్న పర్స్ బు ప్రయాణికునికి అందజేసిన సిబ్బంది

నవ తెలంగాణ-మోత్కూరు

ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు తన పర్స్ ను పోగొట్టుకోగా బస్సు డ్రైవర్, కండక్టర్ ఆ పర్సునుప్రయాణికునికి అందజేయడంతో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. హైదరాబాద్- 2 డిపోకు చెందిన బస్సు (2651) హైదరాబాద్ నుంచి తొర్రూర్ వెళుతుండగా వల్లందాను పవన్ కల్యాణ్ అనే యువకుడు బుధవారం చందుపట్లలో ఎక్కి మోత్కూరులో దిగిపోయారు. బస్సు దిగిన తర్వాత ప్యాంట్ జేబులో పర్స్ లేకపోవడంతో బస్సులోనే తన పర్సు పోయిందని ఆర్టీసీ మోత్కూరు బస్టాండ్ లో కంట్రోలర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కంట్రోలర్ బస్సు డ్రైవర్, కండక్టర్ కు ఫోన్ చేసి విషయం చెప్పడంతో వారు బస్సులో వెతకగా పర్సు లభించింది. పర్సులో రూ.8500, ఏటీఎం కార్డుతో పాటు ఇతర గుర్తింపు కార్డులు ఉన్నాయి. ప్రయాణికునికి పర్సు అందజేయడంతో అతను డ్రైవర్, కండక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్- 2 డిపో డ్రైవర్ యాకాంబ్రం, కండక్టర్ పి.శోభ పాల్గొన్నారు.



విచారణకు సర్పంచ్, కార్యదర్శి హాజరు కావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని తడకమల్ల గ్రామపంచాయతీ నిధులపై, స్థలాల ఆక్రమణల వంటి అంశాలపై వచ్చిన ఆరోపణలకుగాను ఈనెల 11న విచారణ చేపట్టనున్నట్లు డీపీ ప్రతాప్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం, బస్టాండ్ స్థలాల ఆక్రమణ, ఇతర అంశాలపై వచ్చిన ఆరోపణలపై తగు విచారణ జరిపి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపామన్నారు.విచారణకు స్థానిక సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సకాలంలో హాజరుకావాలని కోరారు.

బోరు వేయించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నేరెళ్లపల్లి గ్రామంలో 17 ఏండ్ల కింద గ్రామంలోని సర్వేనెంబర్ 166, 167, 175, 237, 334 లలో 7 ఎకరాల 20 గుంటల భూమిని గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 00 మందికి పైగా ఇండ్ల స్థలాల కేటాయించి పట్టాలిచ్చారు.అక్కడ ఇండ్లు నిర్మించుకోడానికి సరైన వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఇప్పటివరకు గృహాలు నిర్మించుకోలేకపోయారు.ఇటీవల బీజేపీ నేత, మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఇంటి స్థలాలు పొందిన లబ్దిదారులు కలిసి తమ సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన ఆయన ఇంటి నిర్మాణాలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సొంత ఖర్చులతో బుధవారం బోరు వేయించారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు.బుధవారం మండలంలోని పెద్దవూర, పులిచర్ల, వెల్మగూడెం, చలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ రెండవ రోజు సమావేశంలో బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. తొలిమెట్టు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు చతుర్విద ప్రక్రియలు వచ్చేలా చూడాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెళకువలు పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు శ్రీనివాస్ ఝార్జి, హిమవంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

ఈనెల 13, 14 తేదీ లలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ బీఎంఆర్ చౌరస్తా కన్వెన్షన్ హాల్ లో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ 5 వ, రాష్ట్ర మహాసభలకు తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షులు పగడిపాటి నరసింహ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభలకు . తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చకేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్య శాఖ మంత్రి శైలజ టీచర్, రాష్ట్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎ, శాసనమండలి మాజీ సభ్యులు ప్రొఫెసర్ కే .నాగేశ్వర్ హాజరుకానున్నట్టు తెలిపారు.



గోపాల మిత్రులకు అవకాశం కల్పించాలని వినతి

నవతెలంగాణ -నల్గొండ

పశువర్ధక శాఖలో ఖాళీగా ఉన్న సబర్డినేటర్ పోస్టులకు సీనియార్టీ ప్రకారం గోపాల మిత్రులకు అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం నల్లగొండ ,సూర్యాపేట గోపాల మిత్రుల సంఘాల ఆధ్వర్యంలో డిఎల్‌డిఏ చైర్మెన్ మోతే పిచ్చిరెడ్డికి బుధవారం కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ గోపాలమిత్రులుగా విధులు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, గణతంత్ర దినోత్సవ సందర్భంగా అర్హులైన గోపాల మిత్రులకు ఉత్తమ అవార్డులు ఇవ్వాలని కోరారు. చైర్మెన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు కరసాని వెంకట్, ప్రధాన కార్యదర్శి సింగం శ్రీను, ఉపాధ్యక్షుడు బి. గామయ్య కోశాధికారి మహేష్, గౌరవ సలహాదారులు ఎన్ సత్యనారాయణ, పి వెంకట్ రెడ్డి, ప్రభాకర్, సందీప్, సిహెచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడివోల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఎంపీడీవోల సంఘం క్యాలెండర్, డైరీని బుధవారం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షులు బాలశంకర్, ప్రధాన కార్యదర్శి సరిత, పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ సంఘం జిల్లా అధ్యక్షులు అప్పల చంద్రమౌళి, టీజీవో రాష్ట్ర నాయకులు మందడుగు ఉపేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీడీవో నరేందర్ రెడ్డి,ఎంపీడీవోలు జెడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశం చూపు తెలంగాణ వైపే..

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ -మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు దేశంలోని ప్రజలు ఆకర్షితులై తెలంగాణ వైపు చూస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని కిస్టాపురం ఇప్పర్తి పలివెల జక్కల వారి గూడెం రావి గూడెం సింగారం ఉకోండి రత్తిపెళ్లి గంగోరి గూడెం దుబ్బగాలువ గ్రామాలలో హెచ్డిఎఫ్ ఎన్ఆర్జిఎస్ నిధులను మంజూరైన సీసీ రోడ్లు అండర్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు దశలవారీగా కృషి చేస్తారన్నారు. గత మూడు సంవత్సరాలుగా మునుగోడు నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించారన్నారు. మునుగోడును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇచ్చిన మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెనేపల్లి వెంకటేశ్వరరావు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఎంపీడీవో జానయ్య పీఆర్డీ ఈ రఘుపతి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి , చండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



జాజుల అంజయ్య గౌడ్ , జిల్లా నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరుకొండ శీను ప్రజాపతి , ఎంపీటీసీలు చెరుకు కృష్ణయ్య , పోలగొని విజయలక్ష్మి సైదులు సర్పంచులు గుర్రం సత్యం , బొజ్జ సుజాత శ్రీను , గజ్జల బాలరాజు , జక్కల శ్రీను యాదవ్ , గుర్రాల పరమేష్ , నడింపల్లి యాదగిరి , పానుగంటి పారిజాత నరసింహ , సాదు మనెమ్మ , రావి గూడెం ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కూడారై మహోత్సవం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

శ్రీ గోదాదేవి, లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయంలో మండల కేంద్రంలో బుధవారం శ్రీ గోదాదేవి రంగనాథుని కళ్యాణ మహోత్సవం ,ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, మంగళగిరి వరదరాజుల ఆధ్వర్యంలో వైభవంగా కూడారై మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మోర్తాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నెలరోజులపాటు జరిగే ధనుర్మాస ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాషికంటి శ్రీనివాస్,, నంద గంగేష్ , పాసికంటి కృష్ణ ,సోమశెట్టి మహేందర్ ఆలయ కమిటీ సభ్యులు, పూరా ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లగొండ : ధనుర్మాస మహోత్సవంలో భాగంగా బుధవారం పట్టణంలోని రామగిరి లో ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం, పానగల్ లోని రామాలయం, వీటి కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర ఆలయాలలో కుడారై మహోత్సవం అత్యంత వైభవంగా పండితుల వేదమంత్రాలతో కార్యక్రమం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. పానగల్ రామాలయంలో ఆలయ చైర్మన్ కోడిదల యాదగిరి ఆధ్వర్యంలో కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, కొడిదల విజయ యమున ఆధ్వర్యంలో భక్తులకు స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, సభ్యులు ఏట జయప్రద, వేదాంతం శ్రీనివాస్ చార్యులు, కక్కిరేని లక్ష్మీనారాయణ, పాదం ప్రియాంక, హనుమంతు, మిర్యాల స్వామి, కార్యనిర్వహణాధికారి జయరామయ్య, శింగరికొండ శివశంకర్, ఆలయ మాజీ చైర్మన్ చకిలం సంధ్యారాణి,కోగంటి వెంకటాచార్యులు, రామ రంగాచార్యులు, వీటి కాలనీ ఆలయంలో ఎన్ సి పద్మ లతమ్మ, అంజక్క, భారతి, జ్యోతి, కమల, సుమలత, విజయ, ఆలయ అర్చకులు పవన్ శర్మ, సాయి శర్మ, పానగల్లు ఆలయ డైరెక్టర్లు నర్రా యాదయ్య,తెల్సూరు మల్లయ్య, భాతక యాదయ్య, కుంచం రాములు, డాక్టర్ శివరాములు, వెంకటేశ్వర్లు, వేముల కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

నవతెలంగాణ- కేతపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ఆరోపించారు. బుధవారం ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని ఇనుపాముల గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ దేశ సంపదను కోటీశ్వరులు అయినటువంటి కార్పొరేట్ సంస్థలకి కట్టబెడుతూ దేశ ప్రజలను పొట్ట కొట్టే పని చేస్తుందన్నారు. అందులో భాగంగా భాగంగానే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కేతేపల్లి మండల అధ్యక్షులు చింతపల్లి లూర్దూ మారయ్య కార్యదర్శి చౌగోని నాగయ్య మన్యం దుర్గయ్య బట్టు కృష్ణ రాజు శకుంతల సరోజ మునెమ్మ పాల్గొన్నారు.

చదువుతో బాటు మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులు చదువుతో పాటుమంచి అలవాట్లు అలవర్చుకోవాలని,అప్పుడే సమాజంలో మంచి ఉన్నత స్థితికి చేరుకోవచ్చని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి,సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు స్వరక్ష డే సందర్భంగా పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు గల బాలికలకు బాల్యవివాహాలు చేయకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు.సంపూర్ణ సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు తెలియజేశామన్నారు.రక్తహీనత లేకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు.అదేవిధంగా చైల్డ్‌హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 181 గురించి బాలికలకు అవగాహన కల్పించారు.గ్లోబల్ హ్యాండ్ వాష్‌డేలో భాగంగా పిల్లలకు 9 రకాలుగా చేతులను శుభ్రపర్చుకోవడం గురించి వివరించడంతో పాటు వారితో కలిసి చేయించారు.మానవ అక్రమరవాణాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో 'స్వరక్ష డే'ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డిలింగయ్య, మండల నోడల్‌అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శైలజ,లక్ష్మీప్రభ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

బాలికల సంరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని అంగన్వాడీ సూపర్‌వైజరు విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండలంలోని నెల్లికల్ అంగన్వాడీ రెండోసెంటర్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిర్వాణిలు హాజరై మాట్లాడారు.ఆడపిల్లలను పుట్టనిద్దాం..వారిని పెరగనిద్దాం, చదువనిద్దామన్నారు.కుటుంబంలో ఎంతమంది మగపిల్లలున్నా ఆడపిల్ల అంటే మహాలక్ష్మితో పోల్చుతారని అలాంటి ఆడపిల్లను గర్భంలో ఉండగానే తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో మార్పు రావాలని,అది కుటుంబం నుండే రావాలన్నారు.నేటి ఆడపిల్లనే రేపు అమ్మగా ఉద్భవిస్తుందన్న అంశాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని హితవు పలికారు.అమ్మ లేనిది సృష్టి లేదనేది తెలుసుకోవాలన్నారు.సమాజంలో బాలికలు చక్కగా చదువుకుని ఉన్నతస్థానంలో నిలవాలని సూచించారు.ఈకార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్లు శ్రీదేవి,నాగేశ్వరి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి, సుహాసిని, చంద్రశేఖర్, రవి, గర్భిణులు,బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

౯ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -చండూరు

ఘట్టుప్పల మండల కేంద్రం లోని జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా గ్రామ పెద్దలు ఉపాధ్యాయుల చేతులమీదుగా టీపీయూఎస్ క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రోజా మాట్లాడుతూ సమాజంలో అత్యంగా గౌరవమైన స్థాయి ఉపాధ్యాయులదన్నారు. సమాజం కోసం బావి భారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. ఈ కార్యక్రమం లో ఇడం కైలాసం, సంఘం రాష్ట్ర బాధ్యులు రవిందర్ రావు, బండారు శ్రీశైలం, మల్లేశం , నరేందర్ రెడ్డి , రమణ, వాచస్పతి, కేశవ పాల్గొన్నారు.

మోత్కూరు : పంచాయతీరాజ్ మినీస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఇన్చార్జి ఎంపీడీవో చంద్రమౌళి, పంచాయతీరాజ్ మినీస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రచ్చ ప్రభాకర్ రెడ్డి, యాదవరెడ్డి, ఎస్.రాంరెడ్డి, టి.మమత, పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ మార్కెట్ నిర్మాణం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పట్టణంలోని పాత వ్యవసాయమార్కెట్‌లో రూ.27.20 కోట్ల వ్యయంతో నిర్మాణమవుతున్న ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ మార్కెట్, వెజ్,నాన్‌వెజ్, ఫ్లవర్,బోకెస్టోర్ మార్కెట్‌పనులను మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆమె మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డితో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో వ్యాపారుల సౌకర్యార్థ్యం మార్కెట్ కమిటీనిధులు,ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 కోట్లతో 165 కమర్షియల్ షాప్‌లు, ఓపెన్ వెజిటేబుల్స్ ఇంటిగ్రేడెడ్ మార్కెట్‌ను నిర్మించామన్నారు.అదేవిధంగా మున్సిపల్ పట్టణప్రగతి నిధులు కింద రూ.3.20 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వనిధులు రూ.4 కోట్లు మొత్తం రూ. 7.20 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన వెజ్,నాన్‌వెజ్, ఫ్లవర్, క్యాంటిన్,అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ భావనాలను పరిశీలించారు.పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వెలుగువెంకన్న, మున్సిపల్ ఈఈ జీకేడీ.ప్రసాద్, డీఈ సత్యారావు,ఏఈ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గులపోటీలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని దురాజ్‌పల్లి సమీపంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా బుధవారం ఘనంగా విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. పోటీలలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని వివిధ ఆకృతులలో రంగవల్లులను తీర్చిదిద్దారు.కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా పాఠశాలప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ఆనంద్, డైరెక్టర్ హార్దిక్ వ్యవహరించారు.ముగ్గులు వేయడంలో ప్రతిభ కనబరిచిన మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరిపంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

వరి పంటలో కాండం తొలుచు పురుగు,అగ్గితెగులు పై రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వికాస్‌పాటిల్ అన్నారు.బుధవారం రెడ్డిగూడెం గ్రామంలో క్షేత్ర సందర్శనలో భాగంగా వరి పంటపై ఆశించే కాండంతొలిచే పురుగు,అగ్గి తెగులు గురించి రైతులకు సలహాలు, సూచనలు చేశామన్నారు.కాండం తొలిచే పురుగు నివారణకు కటాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్ పి 2గ్రా/లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అగ్గితెగులు ఆశించినట్టయితే ట్రిసైక్లోజోన్ 0.6 గ్రా/లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు.పంట ఎదుగుదలకు 19.19.19 ఎన్ కె పి 5 గ్రా/%శ్రీ%లీటరు నీటితో పాటు జింక్ చేలాటెడ్ 3-5 గ్రా /లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు.పిచికారీకి ముందు పొలం బాగా ఆరబెట్టినట్టయితే త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, రైతులు లకావత్ బాలాజీ, చేపల వెంకన్న, పెద్దివెంకన్న,ధరావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తమతో చిన్నప్పుడు చదువుకున్న తరగతి మిత్రుని భార్య మృతి చెందడంతో అతని కుటుంబానికి తరగతి మిత్రులు బాసటగా నిలిచారు.మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన అద్దంకి ఆశీర్వాదం భార్య రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 1987-88 10వ తరగతి మిత్రులు ఆర్థికసాయం అందజేశారు.ఆశీర్వాదం భార్య రాణి దశదిన కార్యక్రమం సందర్భంగా తరగతి మిత్రులు రూ.22 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్,భూపతి రాములు, సత్యనారాయణరెడ్డి,జలగం కృష్ణ, బెల్లంకొండ సైదులు, గంపల అంతయ్య, బొడ్డుపల్లి లింగయ్య పాల్గొన్నారు.

మెరిట్ లిస్టులో అభ్యంతరాలు స్వీకరిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఖాళీగా ఉన్న 46 కాంట్రాక్టు ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీ కోసం వచ్చిన మెరిట్ లిస్టు దరఖాస్తులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారు.వీటిలో మెరిట్‌లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల వరకు జిల్లా మెడికల్ అండ్ హెల్త్‌ఆఫీస్ వద్ద స్వీకరిస్తామన్నారు.దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ప్రజావేదిక

పెన్‌పహాడ్ :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై మండలంలోని అన్ని గ్రామాల్లో సోషల్ ఆడిట్ 7వ తారీఖు నుండి కొనసాగుతుండగా మండలపరిధిలోని దోసపహాడ్ గ్రామంలో తనిఖీని ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు జాబ్‌కార్డు లేని వారు జాబ్‌కార్డు తీసుకోవాలన్నారు.జాబ్ కార్డు ఉన్నవాళ్లు విధిగా పనులకు హాజరై ఉపాధిపనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు దొంగరియుగంధర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మేకలశ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నేరేడుచర్లలో వాసవి,వాసవి వనితా క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు అలరించాయి.తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు, సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా పలువురు మహిళలు రంగవల్లులు తీర్చిదిద్ది ప్రతిభ చూపారు.తహసీల్దార్ సరిత, ప్రభుత్వ ఉపాధ్యాయినులు స్రవంతి, కళ్యాణీలు న్యాయనిర్ణయితలుగా వ్యవహరించారు.రంగవల్లులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.ప్రథమ బహుమతి జగిని శివాని, ద్వితీయ బహుమతి మద్దెలస్వాతి, తృతీయ బహుమతి పారేపల్లి మంజుల గెలుపొందగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కేబినేట్ సెక్రెటరీ రాచకొండ విజయలక్ష్మీ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, జోన్ చైర్మెన్లు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండశ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్తాలక్ష్మణ్, గజ్జెల కోటేశ్వరరావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, ప్రధానకార్యదర్శి పోలిశెట్టిసంధ్య, కోశాధికారి యాగా భాగ్యలక్ష్మి, ఆర్యవైశ్య పట్టణ మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, వెంపటి వెంకన్న బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, బోనగిరి అంజయ్య, రాచకొండ చంద్రశేఖర్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, చందా కిషన్, నీలాశ్రీనివాస్, మురారిశెట్టి రమేష్, వనితా క్లబ్ సభ్యులు కందిబండ నర్మద గరిణెజ్యోతి, కందిబండ రోజా, రాచకొండ ధనమ్మ, లకుమారపు సువర్ణ, కొత్త పద్మ , వెంపటి కరుణ, భువనగిరి కళావతి తదితరులు పాల్గొన్నారు.



రైతులందరికీ రైతుబంధుఇవ్వాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రైతులందరికీ రైతుబంధు డబ్బులు వెంటనే బ్యాంకులో జమ చేయాలని నేరేడుచర్ల కిసాన్ మోర్చాఅధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.నేరేడుచర్ల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా సమానమేనని చెప్పే ముఖ్యమంత్రి కొంతమంది రైతులకి మాత్రమే రైతుబంధు డబ్బులు జమ వేసి మిగతా రైతుల బ్యాంకులలో డబ్బులు జమ చేయక పోవడం దివాలాకోరు తనానికి నిదర్శనమని ఆరోపించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు ,నేరేడుచర్ల టౌన్ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, నేరేడుచర్ల మండలఅధ్యక్షులు పార్ధనబోయిన విజయ్‌కుమార్,టౌన్ ప్రధానకార్యదర్శి కొణతం నాగిరెడ్డి ,ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, సైదులు,దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ నూతన సంత్సర క్యాలెండర్ ను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు, గౌరవ సలాహదరులు గుండులక్ష్మీనారాయణ, రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్, పట్టణ కార్యదర్శి షరీఫ్, జిల్లా నాయకులు దరావత్ దినేష్, ఒగ్గు సతీష్, తరుణ్, వాసు, శివ, గౌతమ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు .

సుధాబ్యాంకు ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేట

సుధాబ్యాంకు 23వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం ఆరు గంటలకు స్థానిక త్రివేణిగార్డెన్స్‌లో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆ బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్, ఎండి పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.బుధవారం సాయంత్రం సుధాబ్యాంకులో జరిగిన విలేకర్లతో మాట్లాడారు.20 ఏండ్ల నుండి సుధాబ్యాంకు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, విశిష్టఅతిథిగా ఎంపీ బుడుగుల లింగయ్యాయాదవ్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాభాష్యం చిత్తరంజన్ ప్రముఖ లలిత సంగీత దర్శకులు, గాయకులకు సన్మానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వరాభిషేకం శ్రీనిధిచే సంగీత కార్యక్రమం వుంటుందని చెప్పారు.ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్‌కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీటీమ్

నవతెలంగాణ-మఠంపల్లి

మహిళలకు షీటీమ్ అండగా ఉంటుందని షీటీమ్ జిల్లా ఇన్‌చార్జి నాగభూషణం అన్నారు.బుధవారం మండలపరిధిలోని మట్టపల్లి నాగార్జున సిమెంట్ పాఠశాల, జూనియర్ కాలేజీలో షీటీమ్స్, సైబర్‌నేరాలపై, మానవ అక్రమరవాణా, మహిళలు,పిల్లల భద్రత,పై పోలీస్ కళాబృందం, షీటీమ్, భరోసా సెంటర్, ద్వారా అవగాహన కల్పించారు.



ఈసందర్భంగా పోలీస్ కళాబృందం చేత షీ టీమ్, మహిళల భద్రత రక్షణ, మానవ అక్రమ రవాణా, లింగ వివక్ష గురించి,100 డయిల్ గురించి, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్‌నేరాల గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా వంటి అంశాల గురించి ఆటాపాటల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎస్సై ఇరుగురవి, షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్సై పాండునాయక్,షీటీం సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్స్ ఎల్లారెడ్డి, జాఫర్, కానిస్టేబుల్ శివరాం, మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, భరోసా కేంద్రం నుండి రజిత, నాగార్జున సిమెంట్‌పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ రామకృష్ణ,హెడ్‌కానిస్టేబుల్ గోవింద్, బ్లూకోర్టు సిబ్బంది జయరాములు, విజయ్, మనోహర్‌రెడ్డి, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 6,7,8వ తేదీల్లో హలో బీసీ చలో ఢిల్లీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా లెక్కలలో బీసీలను కులాల వారీగా లెక్కించాలని, సమగ్ర కులగణన సాధన కోసం ఫిబ్రవరి 5, 6, 7 వ తేదీలలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తలపెట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ తెలిపారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో 'హలోబీసీ-చలోఢిల్లీ'కి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు.విద్యా,ఉద్యోగరంగంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 50శాతంరిజర్వేషన్లు కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలన్నారు.అదేవిధంగా కేంద్ర కేబినెట్‌లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా బీసీలు 60 శాతం ఉన్నప్పటికీ బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లు 27 శాతం అయినప్పటికీ అమలవుతున్నది 15 శాతం మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అన్నబీమోజు నాగార్జునాచారి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చిరుమరి కృష్ణయ్య,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి డబ్బికార్ మల్లేష్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బంటు సైదులు,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బాసాని గిరి, విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, వేములసుధాకర్, సరికొండ రామకృష్ణరాజు జయరాజు, గుణగంటి వెంకన్న, కర్నాటి శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వేముల రామకృష్ణ, గుండు శ్రీరాములుగౌడ్, యాదవసంఘం ప్రధాన కార్యదర్శి చేగుంట మురళియాదవ్, నల్లగంతులనాగభూషణం, వడ్డేపోయిన సతీష్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గ్రంథాలయానికి గ్రంథాలయ చైర్మెన్ పిన్నిని సంపత్‌కుమార్ బుధవారం పుస్తకాలను బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ గ్రూప్ ఉద్యోగాలకు, టీచర్ ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటాయన్న ఆలోచనతో తాను పుస్తకాలను బహూకరించానన్నారు.ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరేయన్ శ్రీధర్‌రెడ్డి, వెంకటకృష్ణ, విజయ్, చిట్టిబాబు, రమేశ్,రోజా పాల్గొన్నారు.

రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో బుధవారం రైస్ మిల్లు డ్రైవర్ల గేట్ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచాలని కోరారు.వేతనాలు పెంచాలని ఇప్పటికే రెండుసార్లు నోటీసులు అందజేసినప్పటికీ వేతన నిర్వహించకుండా కాలయాపన చేస్తుందన్నారు.వేతనాలు పెంచాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కేవీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల మల్లయ్య, డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు శెనగని సైదులు, వెంకటరాములురెడ్డి, వెంకన్న, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.